1751
శ్రీ వేమన గ్రంథాలయం - తేలప్రోలు
A
2375
శ్రీ వేమన గ్రంథాలయము
తేలప్రోలు (కృష్ణా)

చైనా గెరిల్లా యోధులు

[బుర్రకథ - బొబ్బిలిపాట వరుస]

రచయిత:

కామ్రేడ్ పి. లక్ష్మీకాంతమోహన్

ప్రజాశక్తి కార్యాలయం

:: బెజవాడ ::

ప్రజాశక్తి ప్రచురణ ౬ నవంబరు 1942

★ అంకితం ★

కూలీ, రైతులకు సేవజేస్తూ ఆంధ్రదేశ కమ్యూనిష్టు ఉద్యమంలో తమ సర్వస్వం అర్పించి పనిజేస్తూ అసువుల నర్పించిన కామ్రేడ్స్‌కు రక్తాంజలితో సమర్పితం.

—రచయిత

అయిదణాలు లక్ష్మీ పవర్ ప్రెస్, తెనాలి.

T.PLA108B 1..

పాఠకులతో....

కామ్రేడ్స్,

చైనాప్రజానీకం దాదాపు 1937 వరకూ పలుకష్టాల పాలైంది. ఒకవైపున వ్యాపారానికంటూ వచ్చి, అంగలార్చునట్లుగా, అమాయిక చైనాకూలీ రైతుల కొల్లగొట్టి, విదేశీయులు భోషాణాలునింపారు. రెండోవైపున చైనీయులు గంజినీళ్ళకోసరం విదేశస్థులదగ్గర కాసు చౌకకూలికి నానా బండ బూతులూతింటూ వెట్టిచాకిరీ జేశారు. చైనారాజులు యిదిఅంతా చూస్తూ వూరుకొన్నారు. ఇంతలోకే సన్‌యెట్‌సేన్ ఓమాదిరి క్రొత్తవెలుగును చైనాకు కొనితెచ్చాడు. (1912 లో) తరువాత (1927) జంగ్‌కైషేక్ కమ్యూనిష్టుల్తో కలహంతెచ్చి (ఓవైపున పరాయివాళ్ళు పైబడుతున్నా) దేశాన్ని చీలికల్లో తేలగొట్టాడు.

ఇంతలోకే 1937-7-7 న ఫాసిష్టుజపాన్, చైనామీద విరుచుకొంది. అప్పుడే చైనాకు క్రొత్తదశ ప్రారంభమౌతూంది. కమ్యూనిష్టులు (నాయకుడు: మోసీడంగ్) శత్రువు నెదిరించడానికి జాతీయైక్యత కావాలని నినాదమిచ్చి పోరుకాడారు. పరిస్థితులన్నీ చైనీయులకు నచ్చచెప్పారు. ప్రజలంతా జాతీయైక్యత కావాలనీ, కమ్యూనిష్టులతో కలహంవద్దనీ పోట్లాడి 'జంగ్'ను క్రిందికిలాగి జాతీయైక్యత సంపాదించారు. ఇప్పుడు ప్రజలంతా యేకోన్ముఖంగా ఫాసిజాన్ని పరిమార్చుతున్నారు.

చైనాచరిత్రలో విద్యార్థి, యువజనుల పాత్ర శ్లాఘనీయం. మొదటిసారిగా 1919 లో "యీభూమి (చైనా) మాది," అనే నినాదంయిచ్చి-పరదేశీయుల కుట్రలను బయలుపెట్టారు. 1935 లో 'జపాన్‌పై సంఘటితపోరాటం కావాలి' అని, ప్రాణాలు బలియిచ్చి దేశియైక్యత తీసుకొచ్చారు.

1937 తర్వాత చైనా మారిపోయింది. అంతా యేకమయ్యారు. విద్యార్థులూ, యువజనులూ, యువతీమణులూ మాతృభూమికి సేవచేస్తున్నారు. విద్యార్థులు శాఖలుగా యేర్పడి అయాచోట్ల వైజ్ఞానికప్రచారం చేస్తున్నారు. యూహాన్, షాన్సీ, వూహాన్ మొదలగు రాష్ట్రాలలో యిట్టి సంఘాలు చాలావున్నాయ్. యువజనులంతా కలిసి వేర్వేరుగా అనేక విధాలుగా ప్రజలకు రాజకీయాల్ని బోధిస్తారు. కోరస్‌పాటలు పాడతారు. వీరిలో ముఖ్యంగా గమనింపతగ్గవారు యువతీమణులు. వీరు తాము అబలల

మనే పిరికికబుర్లను పోద్రోలి, రంగంలోకురికి ప్రజాసేవచేసి 'సబలలం' అని నిరూపించుతున్నారు. జీతాలపై నాలుగు, ఐదువేలమంది యువతులు 'మాడమ్ జంగ్ కైషేక్' నాయకత్వంక్రింద పనిచేస్తున్నారు. నేటి చైనాలో 12 రాష్ట్రాల్లోనూ (అసలు 18 రాష్ట్రాల్లోనూ, 6 రాష్ట్రాలు జపాన్ ఆక్రమించింది) 317 మహిళాసంస్థలున్నాయ్! వీటికి స్త్రీజనసలహా సంఘాలు వున్నాయ్. యువతీమణులు యేవిధంగా ప్రజల్లో కలిసిపోయి ప్రచారం చెయ్యాలో యీ సంఘాలు సలహా నిస్తాయ్. విద్యార్థులు తమలో 'మరణమునకు సాహసించినవారు' (Dare To Die Societies) అను సంఘాల్ని స్థాపించుకొని, కార్యరంగంలో కురికేరు.

నేడు చైనాలో ౮ లక్షలమంది గెరిల్లాయోధులు అద్భుతంగా ఫాసిజాన్ని అడ్డుతున్నారు. వీరినాయకుడు కామ్రేడ్ ఛూతే. వీరికి 'హన్‌యీటంగ్' లాంటి గోరిల్లా వీరులూ, 'పోష్' లాంటి సమతావాదులూ సలహాల నిస్తారు. ౮వ రూట్ ఆర్మీ కమ్యూనిష్టులచేత ఆర్గనైజు చేయబడింది. వీని సంఖ్య 1936 నాటికే 5 లక్షలు: పోతే యిక 4వ రూట్ ఆర్మీ, 'కోమింగ్‌టాంగు'కూ, కమ్యూనిష్టుపార్టీకి కల్గిన సఖ్యతచేత, యేర్పడి, కమ్యూనిష్టుపార్టీచే (౮వ రూట్ ఆర్మీ) ట్రయినింగు నందింది. యీ 'నాలుగవ రూటు' వారు 'జీవించియున్న పత్రికలు' అనే పేరుతో ప్రస్తుత రాజకీయ సమస్యలమీద విపులంగా వ్రాసి ప్రజల కందజేస్తారు. యీ దళం 'ప్రఖ్యాతి గాంచిన గెరిల్లావీరులతోనూ, ప్రజారక్షకదళముతోనూ, కూడుకొని వుంది. యీ 'ఆర్మీ' అంటే జపాన్ 'నాన్కింగ్ గవర్నమెంట్'కు ప్రక్కలో బల్లెం. హాడల్! యీవిధంగా నలువైపులనుండి ఫాసిష్టువాళ్ళని నలిపివేస్తున్నారు. (మరి మనమో?). ఈ జాతీయైక్యత చేకూరినందువల్లనే చైనీయులు ౮½ యేండ్ల నుండి ఫాసిజాన్ని అమోఘంగా యెదుర్కొంటున్నారు.

జపాను ఫాసిష్టులు చైనీయుల్ని పెట్టే హింసల్ని, మృగాల్లాగా పీక్కొని తినే విధానాన్నీ యీ చిన్నపుస్తకం సాధ్యమైనంతమట్టుకు చూపుతుందని ఆశిస్తా. విమానదాడిరక్షణ శీర్షికక్రింద మన దేశాన్ని ఎదుర్కొంటున్న అనేక సమస్యలను చర్చించాను. వాటిని వీలయినచోట్ల జతచేర్చి కథ సాగించాలి చెప్పేవారు.

పి. లక్ష్మీకాంతమోహన్

చైనా గెరిల్లా యోధులు

కార్మికవీరా కరుణాలోలా, కర్షకజనపాలా
జయము జయము, మన భారతభూమికి, జయము దిగ్విజయమూ,
జయము జయము, మన ప్రజాశక్తులకు, జయము దిగ్విజయమూ॥
చెప్పబోయేదీ చైనాదీ యండీ, చక్కాగవినాలీ
చైనానుగురియించి, చెప్పేముందూ, జపానునూగూర్చి
కొద్దిగ మనమూ, తెలిసికొందము, కోప్పడకండయ్యా
మనకాగ్నేయంగ, జపాను అంటూ, కలదొకదేశంబూ
ఆదేశాన్ని పాలిస్తూంది, ఫాసిస్టుభూతంబూ
ఫాసిస్టుభూతంపు, పనియేమంటే, ప్రజలగొంతుగోయుటే
కష్టముచేయూ, వారిని యెపుడూ, కాల్చుకుతినునండీ
చెమటోడ్చిపనిజేయు, శ్రమికజీవులా, చంపుకుతినునండీ
పరాయిదేశాల, భాగ్యమంతయూ, పొట్టబెట్టునండీ
ఇతరదేశముల, స్వాతంత్ర్యస్వేచ్ఛల, హరియించుతాదండీ
యిటువంటిరూపం, కల్గినదేశం, ఫాసిస్టు జపానూ

వ॥ ఫాసిష్టుల సిద్ధాంతం ప్రపంచంలోని కూలీ, రైతుల కష్టాల్ని దోచుకు తినడం అవుటచేత,

జపానుదేశం, యేకేటి ధనికులు, యెత్తులువేశారు

వ॥ ఆ జపానుఫాసిష్టులు యేవిధంగా యెత్తులు వేస్తున్నారయ్యా అంటే,

మొట్టమొదట్లో, తూర్పు ఆశియా మ్రింగుదాము మనమూ
అటుతర్వాతా, పేదలరాజ్యం* హరియించవచ్చునూ

---

* సోవియట్ యూనియన్

చైనా గెరిల్లా యోధులు

ఇండియా మొదలైన, దేశములన్నిటి, యిగరబెట్టవచ్చున్
ప్రపంచమంతయు, మింగేసిమనము, పాలనచేద్దాము
పాలనచేస్తూ, ధనముమీదనే, పొదుగుదాము మనము

వ॥ యిట్లా ప్లానువేసికొని, దానికి శంఖుస్థాపనగా ఫాసిష్టు జపానోడు, తూర్పు ఆశియాలోని,

♦ఒక్కొక్క భాగాన్ని, బుట్టలోవాశాడు, వొత్తిడిచేస్తూను
మంచూరియాను, ఫార్మోజాను, మింగివేశినాడూ
మంగోలియాను, హడావిడిలో, ముంచివేసినాడూ
కొరియా ప్రజలా, భాగ్యమంతయూ, కొల్లగొట్టినాడూ
తూర్పు ఆశియా, యీవిధంబుగా, త్రిప్పివేసినాడూ

వ॥ తర్వాత,

జపానువాడి, విషపుకళ్లుగా, చైనాదేశమునా
ప్రసరించాయీ, చైనావారికి, బానిసత్వమీయన్
చైనామీదను, పీళ్ళుకుఆశా, యేలను వున్నాదీ?
భాగ్యవంతమైన, దేశంబు అండీ, చైనాయంతయునూ
ప్రపంచమందున, వరిపంటయందూ, రెండవదేశంబూ
తేయాకుపంటలో, చైనాయిపుడూ, రెండవదేయండి
బొగ్గూగనులే, వున్నాయియండీ, పెద్దవిలోకమునా
ఖనిజాలుచాలా, వున్నాయిగానీ, కనిపెట్టలేదండీ
ఇటువంటిసంపద, చైనాలోనా, వుండియున్నగానీ
చైనావారికి, గనుల్నిత్రవ్వే, తెలివియెలేదండి
భారతీయులా, వలెనేవారూ, బంజచాకిరీతో
మాడువంతులూ, వ్యవసాయముతో, జీవిస్తుంటారూ
నలభైకోట్లా, చైనావారూ, కూలిరైతులండీ

వ॥ అందువల్ల జపాన్ఫాసిష్టులకు

తేరగచైనా, దొరికెనువాళ్ళకు, దోపిడిచేయుటకూ

వ॥ యిట్టి ఫలవంతమైన చైనాను వాళ్ళు వదలిపెడతారా? అందుచేత ఫాసిష్టుజపాన్ వాళ్ళు 1937 జులై 7వ తేదీన,

హఠాత్తుగాను, చైనామీదా, విరుచుకపడ్డారూ

♦ 1895 నుంచీ...

విమానబలముల, నింపివేసిరి, ఆకసమంతయునూ
పల్లెలమీదను, పట్టణంబులపై, బాంబులువేశారూ
నిరాయుధులూ, విన్నప్రజలపై, నిప్పులుక్రేల్చారూ
వేలకువేలూ, కూలీరైతుల, వధించినారండీ
చైనావారిని, యిన్నివిధములా, లొంగదీయజూడా
వ॥ ఫాసిష్టులకు,
యేకుమేకుగా, అయ్యినాదిరా, చైనాదేశములో
పైనబడ్డా, శత్రువులిప్పుడె, పగలదీసివేయగా
కూలీరైతూ, శత్రువునిప్పుడె, కూలద్రోసివేయగా
చైనాయొక్క, గౌరవంబునూ, స్థిరముగనిల్పుటకూ
వ॥ వెంటనే,
దేశములోనీ, కలహములన్నియూ, మానిపోయినాయీ
నల్లమందుభాయిూల్, మేల్కొన్నారూ, నడివిరుగుతుంటే
మాకెందుకనుకునె, సోమరిపోతుల, మత్తేవదలిందీ
శత్రువొక్కడే, మనకందరికీ, జపానువాడంటూ
చైనాలోనీ, జనులంతానూ గ్రహించినారండీ
అమాయికులూ, అయినప్రజలకూ, ఆవేశంబొచ్చెగా
అందరేకమై, జపానువాణ్ణీ, యెదిరిస్తున్నారూ ॥శభాభళీ॥
యువతీయువకులు, యుకజనులంతా
కార్మికకర్షక, కమ్యూనిష్టులు
విద్యార్థిసోదర, వర్గాలంతా
ముసలివాళ్ళు, మరిముతకవాళ్ళుగా
పసిపిల్లబాలాది, చైనాబిడ్డలు
చంపుతున్నారూ, ఒక్కధాటిగా, జపానుసైన్యాలనూ
వ॥ జపాను భేతాళుడు చైనామీదపడ్డ క్రొత్తలో,
విమానాలుగా, చైనావారికి, ఒక్కటైనాలేదూ
ఆయుధాలుగా, చైనాప్రజలకు, అసలేలేవండీ
మోటార్లుమరియూ, మరఫిరంగులూ, మచ్చుకైనలేవూ
టాంకుయుద్ధమూ, అంటేయెరుగరు, చైనాప్రజలంతా
కష్టజీవులే, అందరుగూడా, కత్తులులేవండీ

వ॥ మరియేమున్నాయి అంటే,

వున్నాయండీ, కొయ్యతుపాకులు, నెయ్యికిపదియంటూ
వానినైననూ, వుపయోగించగ, వావి తెలియదండో
అట్లావున్నా, చైనావారూ, యెట్లానిల్చారూ
ఐకమత్యమూ, లోనెయున్నదీ, యెదిరించినిల్చారూ ॥భళాభళీ॥
యుక్తిలోపలనె, యున్నదియండీ, విజయమంతయూనూ
దేశమంతయూ, యేకమయ్యితే, ఆయుధాలకేమీ?
ధీరులు అంతా, ప్రాణాలిస్తురు, దేశరక్షణాకూ
కొంపలు పోతోంటే, దేబెమోముతో, కూర్చోరు చైనీయులూ
బాలులువృద్ధులు, అందరయిపుడూ, రంగంజొచ్చారూ ॥భళాభళీ॥

॥ ఫాసిష్టు జపానువాళ్ళు చేసే క్రూరకృత్యాలకూ, పెట్టే హింసలకూ, మానధనులకు అవమానకరమైన ఘాతుకచర్యలకూ, ముసలివాళ్ళుగూడా యేవిధంగా, సాహసంతో, రోషంతో, ప్రాణాలువొడ్డి, కూలీరైతులకు ఆజన్మశత్రువైన ఫాసిజాన్ని యెదుర్కొంటున్నారో మచ్చుకు ఓ వీర నారీమణి (ఛూ-యూ-ఛేంగూ), 66 యేండ్ల మునలమ్మయొక్క కథ చెప్తాను. పడుచువాళ్ళు మీరు! విన్నండి

వుద్భవించిందీ - ఛూ-యూ-ఛేంగూ - వుత్తరచైనాకూ
దగ్గరయున్నా - మంచూరియాలో - తనరగ ఛ్యూఛేంగూ
రైతుబిడ్డకే - పెండిలిజేసిరి - ఛ్యూఛేంగూమణినీ
*నల్గురుసంతతి - కలిగెరండో - మదాము ఛ్యూఛేంగుకీ
సంతోషస్వాంతులు - వారందరూనూ - శ్రమికజీవులండీ
యేదోయింతా - వ్యవసాయముతో - పస్తులుయుంటూందీ

వ॥ 1931లో ఫాసిష్టు జపానోడు చైనాసామ్రాజ్యంలోని మంచూరియా మీదపడి (చైనావారికి యీయుద్ధం, యిప్పటిది గాదు. యెప్పుడూ, యెక్కడో వోచోట జపానోడుబడి చైనావారిని 1895 నించీ కోసుకు తింటూనే వున్నాడు.) వరుసగా వూళ్ళన్నీ బందిపోటుజేస్తూ వచ్చి,

ఛ్యూఛేంగువున్నా - వూరువచ్చేరూ - జపానుసైనికులూ
గ్రామములోనీ - వస్తువులన్నీ - కొల్లగొట్టిజేసీ

---

*యీ నల్గురిలో పెద్దవాళ్ళిద్దరూ కార్మికులు.

భ్యూ కేంగుయింటిని - చుట్టుముట్టేరూ - జపాను సైనికులూ
ఆసమయంబున - యింటిలోపలా - యెవ్వరులేరండీ
పొలముయందునా - కష్టముశేయగ - వారేవెళ్ళేరో
రైతుయిల్లునూ - జపానువాళ్ళూ - ముట్టడివేసేరో
తలుపునుగట్టిగ - త్రోసీవేసీ - లోపలబడ్డారూ
చేజిక్కినటువంటి - వస్తువులన్నీ - చేతనుబట్టేరో
బియ్యం గోధుమ - రొట్టెలు అన్నీ - ట్రంకుల్లో వేశారో
ఆహారసామాగ్రి - అంతయుగూడా - ఆక్రమించినారూ
తీసుకుపోవా - వీలులేనియా - సామానులైనట్టి
మంచము మొదలగు - సామానులన్నీ - విరగనుగొట్టేరూ
ఆవుయొక్కటీ - దొడ్లోయున్నది - నంబాయంటూనూ
కోడిదూడయే - ముద్దులుగట్టుతు - కలదు ఆవుకేనూ
చిందులువేస్తూ - జపానువాళ్ళను - చీవాట్లుపెట్టిందీ
అంబా అనటం - విన్నారండీ - ఫాసిస్టు పందులూ
ఆవుదగ్గరకు - వచ్చినారురా - ఆ నరహంతకులూ
నాలుగుకాళ్ళను - బంధించారూ - నరరూపరాక్షసులూ
కత్తియొక్కటీ - తీసినారురా - కాళ్ళేనరికేరూ
కాళ్ళనునరికీ - పొట్టనుగోసీ - ప్రేగులుదీశారో
అంబాయంటూ - అడలినాదిరా - అసువులువిడచిందీ
నిలువునప్రాణం - తీసినారురా - నీచపుహంతకులూ
రాక్షసకృత్యం - చేస్తున్నారూ - ముక్కలనరికేసీ
యీవిధంబుగా - చేస్తూయుంటే - యింతలోపలానే
భ్యూకేంగుకొడుకులు - యిద్దరు అంతట - లోపలకొచ్చారూ
ఆకలిబాధతో - పాలాన్నించీ - అప్పుడేవచ్చారూ

వ॥ వీరినిజూసి,

అమ్మాయంటూ - ఆవుదూడరా - అరుపులుబెట్టిందీ
భ్యూకేంగుకొడుకుల - దగ్గరకొచ్చీ - చింతలపోతాదీ
ఆవురుమంటూ - భ్యూకేంగుబిడ్డలు - ఆవుదూడనపుడూ
కౌగలించిరీ - దుఃఖంబపుడూ - పొంగిపొరలిరాగా
యిదియంతయునూ - సైనికుడొకడూ - యిట్టిజూశాడూ

నరబలితనకూ - దొరికిందంటూ - నవ్వుతుపిస్టలునూ
చేతనుబట్టీ - చల్లగతానూ - వీరివద్దకేనూ
వస్తూవుంటే - అప్పుడుదీనిని - యెవరుజూచినారూ!
ఇద్దరిలోకీ - చిన్నవాడురా - యిదియంతజూశాడూ ॥భళాభళీ॥
జపానువాళ్ళూ - చేసేచేష్టలు - కళ్ళారజూశాడూ ,,
సర్వనాశనం - అయినవస్తువులు - చాలగగాంచాడూ ,,
చూడంగానే - రక్తమంతటా - చిమ్మికొట్టినాదీ ,,
పిడికిలిబిగించి - వచ్చేవాణ్ణీ - తలపగులగొట్టేడో ,,
నెత్తురుగ్రక్కుచు - ఫాసిష్టువాడూ - నేలనుబడ్డాడూ ,,
అంతట యింకో - జపానువాడూ - యేమిజేసినాడూ ?
గురిపెట్టిచూచీ - చిన్నవాణ్ణిగా - కాల్చివేసినాడూ
నిప్పులు పూదుచు - కుర్రవాడురా - నేలకొరిగాడో

వ॥ తర్వాత ఆ సైనికుడు యేమిజేసినాడనగా,

గురిజూచి తానూ - పెద్దవానినీ - కాల్చగబోయాడూ
విషయమంతయూ - పెద్దవాడుతాన్ - వెంటనెగ్రహియించీ
చేతిలోయున్నా - పారతోతానూ - గుండ్లుతగులకుండా
దేహానికంతకు - రక్షణయిస్తూ - ముందుకునడిచాడూ
ముందుకుబోయీ - జపానువాడీ - ముచ్చెపగులగానూ
*యినుపపారనూ - నెత్తిమీదనే - దించివేసినాడూ ॥భళాభళీ॥
శీఘ్రంబుగనూ - మెదలకుండగా - జపానువాడంతా
తాతలయొక్క - పట్ణముజూడగ - తానే వెళ్లేడూ ॥భళాభళీ॥
అప్పుడు వెంటనే - మిగిలినయట్టీ - ఫాసిష్టువాళ్ళంతా
పెద్దవానినీ - పట్టడానికే - ప్రయత్నించినారూ
విప్లవవీరుడు - పెద్దవాడురా - వీళ్ళకుదొర్కుతాడా ?
రైతుబిడ్డరా - పెద్దవాడుతాఁ - రయ్‌రయ్‌మంటూనూ
గుమ్మముదాటీ - గోడదుమికీ - ఛాలోయన్నాడూ

వ॥ తరువాత ఛ్యాఛేంగుసతీ, ఆమె మిగతా యిద్దరికొడుకులూ,

అవుకోసమూ - గడ్డితట్టల్లో - వస్తూవున్నారూ

---

* నిరాయుధులైన కూలీరైతుల వద్దవుండే ఆయుధాలు అవేగా?

వచ్చేవచ్చే - వారినివాళ్ళూ - జపానుసైనికులూ
కాలిబూట్లతో - కాళ్ళిరగదన్ని - క్రిందనుపడ వేసీ
ఘ్యాటేంగుకొడుకుల - యిద్దరిలోనూ - చిన్నవాణ్ణిపట్టీ
*బాయొనెట్లతో - పొడిచారండీ - పొత్తికడుపులోనా
పస్ పస్ మంటూ - గుండెలమీదా - పొడుస్తువుండేనూ
అప్పుడాతడూ - యేమనితలచెను - హర్షమొందగానూ
చచ్చేవాడిని - చచ్చుచునుంటిని - పూర్కొచచ్చుటేలా ! ॥భళీ॥
వెధవచావునూ - చావను నేనూ - కార్మికబిడ్డనుగా
దెబ్బాకుదెబ్బా - తీయాలంటూ - ధైర్యముచేపట్టీ
చేతిలోయున్నా - సుత్తినిబెట్టీ - జపానోడియొక్కా
మూతిమీదనే - కొట్టాడండో - ముందరిపళ్ళూడాయ్
పళ్లికిలిస్తూ - జపానువాడూ - పండుకొబడ్డాడూ
యిట్లాగాదుర - పనియనుకొనిరి - జాపానుసైనికులూ
ఘ్యాటేంగుసతినీ - యిద్దరికొడుకుల - జపాణ్ద్రోహులురా
యింటిలొబెట్టీ - యింటికియపుడూ - నిప్పంటించారూ
యివ్వటమంటే - స్వాతంత్ర్యంబూ - యిట్లాగవుంటుందీ!
భగభగమంటూ - యిల్లుఅంతయూ - మండుచువుండగనూ
జపానువాళ్లూ - చుట్టలుబీకుతు - జల్సాగున్నారూ
కేకలువేస్తూ - చప్పట్లుగొట్టీ - గంతులువేశారూ
యిట్టివేళలో - మ తొఘ్యాటేంగ్ - యెట్లాయున్నాదీ
మూడోవాడూ - దూలాముపడి - మరణమునొందేడో
దిక్కులేకనూ - తెన్నులేకనూ - ధైర్యముజేసిందీ
దాపునయున్నా - పలుగూతోనే - దొడ్డితలుపునపుడూ
బిడ్డసాయమున - బద్దలుకొట్టీ - బయటకువచ్చిందీ
నిపాలోయున్న - జపానువాళ్లూ - యీమెనుచూళ్లేదూ
ఫాసిజానికీ - యిద్దరబిడ్డల - బలినేయిచ్చిందీ
అక్కడినించీ - యింకొకగ్రామం - పారిపోయిందీ.

వ॥ ఆవిధంగా ఫాసిస్టుల ఘోరకృత్యాలు చూశాక, యెదటబడి యుద్ధం

---

* సన్నీలు (తుపాకీచివర వుంటాయ్)

చెయ్యలేకపోయినా, *'చాటుమాటుయుద్ధం'తో జపానువాణ్ణి చావ
గొట్టి చైనాలోనించి తరిమివెయ్యాలని,
ప్రతిజ్ఞయామే - పట్టిందండీ - పౌరుషంబుతోనూ
♦ జపానువాళ్ళను - నాశముచేయా - శపథముపట్టిందీ
గ్రామగ్రామములు - తిరుగుతున్నదీ - మాతాఛ్యూటింగూ
జపానువ్యతిరేక - ప్రచారమామే - చక్కగజేస్తూందీ
చేస్తూయుంటే - జపానువాళ్ళూ - సడికట్టేరండీ
సడికట్టియామెను - అరెస్టుచేయగ - యత్నాల్ జేశారూ
దానికితోడుగ - జపానువాళ్ళూ - చైనాదేశములో
తయారుజేసిన - దేశద్రోహులూ - ఛ్యూటేంగునుగూర్చి
ఫలానిచోటా - ఫలానిపల్లెలో - ప్రచారంబునైతే
చేస్తూవుందని - చెప్పినవెంటనె - జపానుసైనికులూ
‡వందమందియే - బయలుదేరితామ్ - †యిల్లు ముట్టడించీ
ఛ్యూటేంగుసతినీ - అరెస్టుజేసిరి - చిత్రముగానపుడూ
అరెస్టుజేసీ - కోర్టుకు ఆమెను - అప్పగించినారూ
ఛ్యూటేంగుసతిపై - ప్రశ్నలవర్షం - కురిసింది కోర్టులో
అప్పుడు ఆమే - భయముజెందకను - యిట్లు బల్కినాదీ
"జడ్జీగారూ, జడ్జీగారూ, చూడండి నారూపమూ.
పరాకులేకా - వినండి మీరూ - జడ్జీదొరగారూ
అరవైయేండ్లా, ముసలిముండనూ, అంతపనిని నేనూ
చేసానంటే - నమ్మనుగలరా - చింతయింతలేకా!
గెరిల్లాయుద్ధం - అంటేనాకూ - కూసింత తెల్యాదూ
యివ్వాళో రేపో - చచ్చిపోతానూ - నాకెందు కిదంతా?
ఆలోచించుడి - న్యాయంబు మీరూ - కనికరంబుతోడా"

---

* దీనినే 'గెరిల్లాయుద్ధం' అంటారూ

♦ జపానువాళ్ళంటే ప్రజలుగాదు! జపాన్ ఫాసిష్టులు

‡ ఒకళ్లో యిద్దరో వస్తే, వాళ్ళని ఫైసలాచేసేదే !!

† 1934 జూన్‌లో ఓ వూరులో యిల్లు అద్దెకు తీసుకొని వుంటూంటే......

అవిఘ్నంబుగా - చెప్పినాదిరా - అరవైయేళ్ళవృద్ధూ
ముసలియామెకూ - వ్యతిరేకంగా - మానఘను హైనట్టీ
చైనావారూ - సాక్ష్యమేమియూ - చెప్పలేదుగానీ
యెంగిలికూళ్ళను - కుడిచేవాళ్ళూ - వొకల్లొ యిద్దారో
చెప్పిరి గానీ - కేసుయంతటూ - నిగపడలేదండీ
అరవైయేండ్ల - వృద్ధును జడ్జీ - అట్టేజూశాడూ
"నమ్మలేనురా - నమ్మలేనురా - యీకేసునంతానూ
యేముకలగూడూ - యుద్ధముచేయుట - యెక్కడైన వుందా ?
వదలిపెట్టుడూ - ముసలిముండనూ - తక్షణంబు యిపుడూ
కాశికిబోయీ - పట్టుకువచ్చారు - కొంగరెట్టలానూ !"
కేసుకొట్టేశాను - వెళ్ళుమన్నాడూ - మాతా భ్యాటేంగుని

వ॥ ఆసమయంలో యిదివరకు గోడదూకి పారిపోయేడే పెద్దకొడుకు! ఆయన, అక్కడ,

తనరగయండీ - మారువేషమున - తీర్పునువిన్నాడూ
జడ్జీయొుక్క - తెలివితేటలకు - సంతోషించాడూ
భ్యాటేంగుసతినీ - వీరమాతగా - మదినేయెంచాడూ
బయటకువచ్చిన - తల్లికితానూ - శాల్యూట్ చేశాడూ
తల్లితో దేశం - తిరుగగ తానూ - తరలివెళ్ళి వాడూ
ప్రచారంబునూ - వుద్ధృతంబుగా - చేస్తూయున్నారూ
పల్లెపల్లెకూ - ప్రచారమంతట - ప్రాకిపోయినాదీ
యీచందమ్మున - ప్రచారంబునూ - చేయుచుండగానూ
కొందరువిద్యార్థి - యువకులు వారితో - కలసిపోయినారూ

వ॥ విద్యార్థుల్నీ, తన కొడుకు లిద్దర్నీ చేర్చి, 'ఘుంగాన్ సేన'లో ప్రధాన కార్యాలయము స్థాపించింది. (తరువాత ఆమె కొడుకు లిద్దర్నీ ప్రచారం కోసం దక్షిణచీనాకు పంపింది)

చాలామందీ - సానుభూతిని - సంపాయించిందీ
అందర్నికూర్చి - గెరిల్లాదళం - యేర్పాటుజేసిందీ
అంతమట్టుకూ - పిస్తోలుగాల్చుట - యేమియెరుగదామే !
పొరుగింటివారీ - పిస్తోలునామే - అరువుదెచ్చికొందీ
చాకచక్యముగ - దానినిగాల్చుట - చక్కగనేర్చిందీ

చైనా గెరిల్లా యోధులు

పిస్తోలునించీ - ఫిరంగి ప్రేల్చగ - ప్రవీణురాలైందీ
తంటాలుపడుతూ - యిద్దాంబుగా - తయారయ్యినాదీ
అప్పటినించీ - గెరిల్లాయుద్ధం - చేస్తూవున్నాదీ
గెరిల్లాయుద్ధం - అంటే యెపుడూ - చాటుమాటు గానూ
శత్రువు నెప్పుడు - తిప్పలుబెట్టుటె - శాయశక్తులానూ

వ॥ యీ మెదళ్ళంవారు,

అటువంటియుద్ధం - చేయగవీరూ - అయత్తమయ్యారూ
జపానువాణ్ణి - చావగొట్టగా - సిద్ధంబు అయ్యారూ
ప్రచారమంతట - బ్రహ్మాండముగా - ప్రజ్వరిల్లినాదీ
యిట్లుచేయుచూ - ఒకగ్రామంబూ - వీరువచ్చినారూ
ఆపల్లెలోనా - ప్రచారంబునూ - అద్భుతంబుగానూ
చేస్తూవుంటే - కొందరు ఆమెను - యిట్లా అడిగేరూ
"గెరిల్లాయుద్ధం - యేమితెలుసునే - ముసలిముండనీకూ
వూరకెయెందుకు - ప్రాణాలు తీస్తావ్ - వూరువదలిపోవే
కిష్టా రామా గోవిందయంటూ - కూర్చొనితినలేక!
ప్రచారమంటూ - బయలుదేరేనూ - పిచ్చిగినెక్కిందా!
యిదోకవేషం - వేసికొనీ - యీవూరువచ్చావా
చచ్చేముండకు - యీ వేషములతో - సాధకమేముందీ
జపానువాళ్ళూ - చూస్తేనిన్నూ - చంపేవేస్తారూ!
యుద్ధములేదూ - నీబొందలేదూ - యెందుకుయిదియంతా
యెందుకువచ్చిన - తిప్పలుయిదీ - యింటికి బొమ్మనిరి"
అప్పుడు ఆమె - చిరునవ్వుతోనూ - యేమిజెప్పినాదీ
"వినాలిమీరూ - వినాలిమీరూ - *పిల్లలు మీరంతా
ఫాసిస్టువాళ్ళూ - మనదేశంపూ - భాగ్యమంతయూనూ
దోచుకుపోతూ - వుంటేమీకూ - ధైర్యంబులేదేమీ?
మనవాళ్ళందర్నీ - ఆవిధంబుగా - మాడ్చివేయుచుంటే
ఛాలెంజిజేస్తూ - జపానువాళ్ళూ - చంపివేయుచుంటే
కళ్ళప్పగించీ - మనమంతానూ - కూర్చొనివుంటామా!

---

* వయసులోగాదు! రాజకీయములో!

బ్రతుకుశాశ్వతమ - బ్రతుకుటయెందుకు - బ్రతుకుతెరువుపోతే
కాకాయంటూ - చిరకాలంబూ - కాకిబ్రతుకదేమీ ?
దేశనాయకులు - యేనిగ్రహంబుగా - ఘనమానవులొడ్డి
స్వాతంత్ర్యముకై - ముందుకువచ్చిరో - ఘూటే* మాసీలూ
భయముజెందకుడు - జ్ఞాపకముంచుడి - పిల్లలుమీరంతా
మనదేశమంతా - భగభగమంటూ - మండిపోవుచుంటే
మనదేశస్థుల - మానాభిమానం - మంటగలిసిపోవే
చూస్తారెందుకు - పదండిముందుకు - జపానుద్రోహులనూ
వచ్చినవాళ్ళను - వచ్చినత్రోవన - వెళ్ళగొట్టవలెనూ
గెల్చితిమంటే - స్వారాజ్యంబును - కళ్ళజూచుదామూ
చచ్చితిమంటే - మనపిల్లలంతా - సుఖముగవుంటారూ
రామరామయని - దేశముద్రిమ్మంగగ - రాజులాముకాదూ
కూలీవాళ్ళము - అందరమూనూ - కష్టజీవులామూ
జపానునక్కలు - మనల్ని అందర్నీ - చంపివేయకముందే
దేశముకొరకై - ప్రాణమివ్వగా - తొందరగారండీ
యింటిలోపడ్డా - దొంగనుమనమూ - విరగదీయవలెనూ

వ॥ కనుక యిక్కడ యెవడైనా,

“జపానువాడూ - వుంటేనాకూ - చప్పునచూపండీ
తర్వాతమీరూ - మూడ్గురుగానీ - తడాఖాయంతా
పిల్లవాడికీ - వుండేలుదెబ్బా - యేంతెలుసునయ్యా
ముసలిముండనో - ముతకముండనో - ఆసైనితెల్లుంది
చాటుయుద్ధమే - చూపిస్తానూ - స్థైర్యముగుండండీ”
అనగానెవాళ్ళూ - ఆశ్చర్యపోయీ - [illegible]
చీకటిపడ్డా, తర్వాతవాళ్ళు - మాతో[illegible]
చూపేరండీ - పారావాళ్ళను - దూరముగానుండీ
దూచుటకొచ్చిన - వందమందిగా - మూలనునక్కేగా
మూలనునక్కి - ముసలిదిజేసే - మాయలుజూస్తేగా

---

*మాసీ అంటే మాసీడంగ్, చైనాకమ్యూనిస్టు పార్టీ నాయకుడు. ఘూటే, కూలీ రైతుసైన్యాల సర్వసేనాని.

చైనా గెరిల్లా యోధులు

మూలనునక్కి - మునలిదిజేసే - చిత్రముజూస్తారూ

వ॥ అప్పుడు మాతాఛూటేంగు,

పిస్తోల్సుపుచ్చూ - చేతబట్టెరా - మదాముఛ్యాటేంగూ
గురిపెట్టిచూసే - గ స్త్రీవాణ్ణి - గుండుదెబ్బతోనూ
ప్రేల్చివేసెనూ - భూమిమీదనే - పడ్డాడువాడంతా ॥భళాభళీ॥
యిద్విగంబుగా - గ స్త్రీవాళ్ళపై - పిస్తోల్ ఆడించే
ఢాంఢాం, ఢామ్మంటా - గుండుకుప్రేల్చిందీ
ఒక్కదెబ్బకే - పడుతున్నారూ - యిద్దరుముగ్గురుగా
అమ్మోబాబో - అంటూవాళ్ళూ - జపానుపోలీసులూ
పెద్దలయొక్క - పట్టముజాడగ - పరుగునవెళ్లారూ
మానధనులనే - మాడ్చినందుకూ - ప్రతిఫలమిదియంటూ
బాలురవృద్ధుల - చంపినయందుకు - బహుమతియిదియంటూ
ప్రతీకారం, ప్రతీకారమంటూ - గుండ్లేబలికాయీ
అప్పుడుయెట్లా, యేలాగున్నరు - పారావాళ్ళయితే
చీకట్లోనా - కన్నులుగానక - చిందులువేశారూ
నృత్యముచేస్తూ - మాతాఛ్యూటేంగ్ - నలుగుర్నిజంపిందీ
కుప్పల్కుప్పల్గ - బడుతున్నాయీ - శవాలుమిక్కిలిగా
గిరగిరగిరగిర, గిర్రనతిరిగీ - క్రిందనెబడ్డారూ
యీవిధంబుగా - ప్రేల్చినాదిరా - యిరవైముగ్గుర్ని
ధనాధనాధన్ - ధనాధనాధన్ - ధనాధనాధన్ధన్
కాళ్ళకుబుద్ధిని - చెప్పేరండీ - మిగిలినవాళ్ళంతా
చాటుయుద్ధమూ - యివ్విధంబుగా - చూపించినాదండీ
చిత్రముజూస్తున్న - జనమంతానూ - చప్పట్లు గొట్టేరూ
వెనుక యీమెనూ - ధిక్కరించినా - పెద్దలు అందరునూ
వీరమాతగా ఛ్యూటేంగుసతినీ - వారే గొల్చారూ
వీరమాతకీ జేజేల్ వారూ - వెంటనెగొట్టేరూ
గెరిల్లయుద్ధం - అంటేవారికి - చక్కగ తెలిసింది
చేరగతామూ - గెరిల్లాలుగా - సమ్మతి దెల్పేరూ
గెరిల్లాయొక్క - పద్ధతినేర్వగ - చాటుచోటులైనా
కొండల్లోకీ - బయలుదేరిరి - దులుకుతూను తామూ

చైనా గెరిల్లా యోధులు

అందర్నీ యామే - గెరిల్లాలుగాన్ - తయారుజేసిందీ

వ॥ యిట్లావుంటూంటే ఓసారి జపాను సైనికులు ఒకమైదానంలో డేరా వేసికొని యున్నారని, గెరిల్లా గూఢచారులు చెప్పేరు. అప్పుడు మాతా భ్యాటేంగు,

గెరిల్లాలను - పిలిచినాదిరా - ఒక్కతావుకామే
పన్నుగడలన్నీ - వివరించిందీ - పొందుగాను తానూ
తనవెంటానే - రమ్మన్నాదీ - తోంభైయిద్దరినీ
డేరాల్‌చుట్టూ - దూరముగానూ - తోంభైయిద్దరినీ
*నుంచోబెట్టెను - కాపలయివ్వగ - నేర్పుగానుతానూ
చేతనుబట్టెను - మూడుబాంబులూ - చిత్రమ్ముగ భ్యాటేంగ్
జపానువాళ్ళూ - కూడేచోటికి - చోద్యమ్ముగ తానూ
చల్లగబోయీ - ‡బాంబులు యామే - మెల్లగబెట్టిందీ
అప్పుడు యెట్లా - యేలాగున్నరు - జపానువాళ్ళయితే
పహిలాపచ్చీస్ - మీదనెయున్నరు - జపాను సైనికులూ
†గేషాకన్యల - పెట్టుకుతామూ - గోలచేయుచుండ్రీ
నిషామీదనే - కళ్ళనువారూ - విప్పిచూడలేదూ
డేరాల్‌దాటీ - మాతాభ్యాటేంగ్ - యివతలకొచ్చాది
కాపలాలుగా - యిన్నున్నారూ - గెరిల్లాలంతా
యింతలోగనే బాంబులుప్రేలిన - చప్పుడు వినవచ్చీ
పారాహుషార్ - తోనున్నారూ - గెరిల్లాలపుడూ
బాంబులుప్రేలగ - డేరాలన్నీ - గాలిలోయెగిరేయీ
జపానువాళ్ళూ - తుండేలెగిరి - ధరణినిబడ్డాయీ
బయటకువచ్చే - జపానువాళ్ళను - గెరిల్లాలపుడూ
యేరీయేరీ - చంపారండీ - కుయిక్కుమనకుండా
అప్పుడు యెట్లా - యేలాగున్నది - మాతాభ్యాటేంగో
వీరనృత్యమూ - చేసున్నాదీ - హుషారుయిన్నూనూ

---

*మనిషికీ మనిషికీ మధ్యలో వందగజముల యెడముంది.

‡ టైము బాంబులు

†వీరి సంగతి ముందువస్తుంది.

చైనా గెరిల్లా యోధులు

రణమోరణమో - రణమోయంటూ - రణంబుజేస్తాదీ
నలభై యిద్దరు - జపానువాళ్ళను - నోరుయెత్తకుండా
యముడిదగ్గరకు - పంపినాదిరా - యుద్యోగాలకొరకై
యీవిధంబుగా - గెరిల్లాయుదం - తానేజేసిందీ
జపానువాళ్లూ - దుర్గ్వధంటుగా - కథాఅయ్యారూ.

వ॥ గెరిల్లాలంతా స్వస్థానానికిపోతూ,

కన్యలజూసిరి - వెళ్ళిపోవృచూ - కొందరీనితామూ
అతిఘోరంగా - యేడుస్తువారూ - అప్పుడుయున్నారూ
కన్యలనప్పుడూ - ఛూ్యటేంగుసతీ - కళ్ళనుజూసిందీ
యెందుకుఅమ్మా - యేడుస్తారూ - యేమికారణంబూ?
యెవ్వరుమీరూ - దేశంబుయేదీ - యెందుకువచ్చారూ
యీచందమ్మన - లాలనగానూ - అడుగగవారలనూ

వ॥ అందుకు వారు యిట్లా అన్నారు,

మాదేశంబే - జపాను, తల్లీ - ముగ్ధలంబుమేమూ
పేదవారియా - యింటియందునా - పుట్టినాముమేమూ
తిండిలేకనూ - దారిలేకనూ - తిప్పలుపడుతోంటే
యేదోయింతా - దొరికినదానితో - పస్తులుయుంటూంటే
యీరీతిగనూ - మేమంతానూ - ఆరులమైయ్యుంటే
జపానుయొక్క - అధికార్లప్పుడూ - మమ్మలనందరనూ
జపానువాళ్ళ - సైన్యంబునకూ - చింతయేమిలేకా
కామభోగముల - తృప్తికివారితో - కలిపినారుతల్లీ
కీలుబొమ్మలా - లాగనుమమ్మా - యిచ్ఛవచ్చినట్లూ
చెరుస్తుమమ్మా - చేవనలాగీ - శిధిలముజేశారూ
పెళ్ళియులేదూ - పేరంటంబూ - అంతకంటెలేదూ
తల్లిదండ్రీ - సోదరులానూ - కళ్ళజూడలేదూ
లక్షలాదిగా - మావంటివారూ - జపానులోనిపుడూ
పతితజీవనం - జీవిస్తూనూ - వుండినారుతల్లీ
పాపిష్టిదేవుడు - యెందుకుమమ్మా - పుట్టించాడమ్మా
వేశ్యలగామా - మేమంతానూ - చేయనుబడ్డామూ

*గేషాలంటరు - మమ్ములనందర - అనాథలామమ్మా
రక్షించాలీ - మమ్ములనందర - లేకపోతె మేమూ
ఫాసిస్టుపశువుల - నీచపువృత్తికి - బానిసలయ్యేమూ
యీవిధంబుగా - గేషాలయొక్కా - దైన్యపుచరితంబూ
చెప్పంగానే - మాతాఛ్యూటేంగ్ - శోకము జెందిందీ
అప్పుడుఆమే - విశదముగానూ - యిట్లేజెప్పిందీ
యెక్కడవున్నా - ఫాసిస్టువాళ్ళూ - ఒక్కటేనుబిడ్డా
ఫాసిజమంటే - కూలిరైతుల - ప్రబలశత్రువమ్మా
ఫాసిస్టుయొక్కా - పాలనక్రిందా - ప్రజలందరూనూ
అణచివేయబడి - రేక్కలకష్టం - అప్పగించవలెనూ
మాననీయులా - మానాభిమానం - మంటగలుపవలెనూ

వ॥ ఇట్టి శత్రువుతో (జపాన్ ఫాసిజంతో) మేము పోట్లాడుతున్నాము. మాదేశంలాగా అందరుగూడా 'బందిపోటుల' బారినుండి రక్షింపబడా లని మాసంకల్పం. ఇదిగో వీరంతా గెరిల్లాసైనికులు. మీసోదరులు; మాతోవస్తారా ? విరోధితో పోట్లాడడానికి ? అని చెప్పగా,

గేషామోములు - వికసించాయీ - సంతసమందిరిగా
దారియులేదూ - తెన్నూలేదూ - శరణాగతులమ్మా
అంతకంటెనూ - మహాభాగ్యమూ - యింకయుండగలదా ?
జపానువాడూ - మాకునుగూడా - శత్రువేనుతల్లీ
స్వాతంత్ర్యప్రియులా - అందరితోనూ - చేతులుమేమంతా
కల్పుటానికీ - సిద్ధముగానూ - వుండినాముతల్లీ
పదండిముందుకు - పదండిపోదాం - పోదాంపైపైకీ
గేషాకన్యలు - తామందరునూ - గెరిల్లాలవెంటా
బయలుదేరీ - వెళ్ళిపోయిరీ - భయమునువదిలేసీ
వెంటనె అందరు - కొండల్లోకీ - వెళ్ళిరివారంతా

వ॥ ఇట్లా ఆమెజేసే ఘనకార్యాలుజూసి,

చాలామందీ - గెరిల్లాలుగ - మారేపోయారూ
నేనువచ్చెదన్ - సేవస్తానంటూ - నవ్వుతువచ్చారూ

---

*జపానుధనికులకు కూలీరైతుబిడ్డలు తార్చబడుతుంటారు. వీరినే గేషాలంటారు.

అందర్నికూర్చి - శాఖోపశాఖల్ - అమర్చుతున్నాదీ

వ॥ తర్వాత కొన్నాళ్ళకు,

పెరిపింగుదగ్గర - నివాసంబునూ - పొందుగజేసికొనీ
డబ్బ్బాబదస్కాం - దళానికామే - ప్రోగుజేసినాదే
చాలామందీ - సహాయంబునూ - సంపాదించిందీ
గేపాకన్యల, కందరికీనీ, గెరిల్లాట్రయినింగూ
వక్కటొక్కటే - యిచ్చినాదిగా - వేయికళ్ళతోడా
ఇంతేగాక - గేపాలకునూ - అచ్చుపనులునేర్పి
* పత్రిక వొక్కటి - నడుపుచునుండెను - పొందుగానుతానూ
తూటాలు మొదలగు - మందుగుండ్లనూ - తయారుజేయించీ
గెరిల్లాలా - శాఖలన్నిటికి - కొర్కెతోనూ ఛ్వ్యాటేంగ్
చిత్రముగానూ - అందించేదీ - జపానుపోలీసులా
కళ్ళనుబడక - వానినన్నిటిని - కార్యదీక్షతోడన్

వ॥ యిది యిట్లావుంటే, అక్కడమైదానంలో జపానుసైనికులు చచ్చిన సంగతి ఫాసిస్టు అధికార్లు విన్నారు. అప్పటినించీ మానలమ్మలంటే జాపానువాళ్ళకు హడల్! అందువల్ల,

అంతటినించీ - ప్రతిముసలమ్మను - అపుదలనుజేసీ
యేవూరునీదీ - నీపేరుయేంటీ - యెందుకొచ్చినావు!
అని ప్రశ్నిస్తూ - నుంచోబెట్టీ - పోదాజేస్తారూ
స్త్రీపోలీసుల - నియమించారూ - వేలకొలదిగానూ
అయిననుగానీ - మదామ్‌ఛూటేంగ్ - అంతుపొంతులేదూ

వ॥ అదిఅట్లావుంది. యిక్కడ యీమె పెరిపింగుదగ్గర వుంటూ, పీకింగ్ పట్ణానికి ఓసారి,

కరపత్రాలూ - తీసుకుపోయే - కాలమువచ్చిందీ
పాకీదానీ - వేషముతోనే - ఛకడుగనడిచిందీ
పాకీదానీ - వేషముతోనే - పీకింగునగరమునా
ప్రవేశించెనూ - అతిధైర్యంతో - పట్టపగలువేళా
పాకీదానీ - బుట్టలోపలా - కరపత్రములున్నయ్

---

* ఆక్రమిత చైనాలోని ప్రజలకు అవసర సలహాలిస్తూ......

మరికిచెత్తయని - జపానువాళ్ళూ - మూతిచూపలేదూ
యివ్వాల్సినోళ్ళుకు - యిచ్చేసితానూ - యింటిదోవపట్టే
పట్నముబయటకు - వస్తూతానూ - ఫాసిష్టుపోలీసునూ
పిస్తోలుతోనే - స్పెసల్ జేసెను - పంతముతోతానూ
చూళ్లేదండీ - యీసారిగూడా - జపానుపోలీసులూ
చీకట్లోకీ - అప్పుడుఛ్యూ్యటేంగ్ - ఛాలోయన్నాడీ

వ॥ ఒకానొకసారి, యీమె ఓపట్టానికి,

తూటాలుకొన్నిటి - తీసుపోయే - తిరియేవచ్చిందీ
యెడ్లబండివోటి - పొందుగతానూ - యేర్పాటుజేసిందీ
బండిజల్లరోటి - నేర్పుగయామే - బండిపైనవేసి
తూటాలుకత్తులు - జల్లయడుగునా - యుక్తిగయుంచిందీ
*వానిపైననే - కూరగాయలూ - వేసినాదియండీ
*వానిమీదనే - పండ్లుఫలాలూ - వుంచినాదియండీ
ముస్తాబయ్యేను - కాయలుఅమ్మే - ముసలిదానివలెనూ
తొట్టిలోగూర్చొని - ఛోఛోయంటూ - తోలుకుపోతూందీ
అహాయ్యిఛోయంటు - అహాయ్యిఛోయంటు - అదిలీస్తున్నాడీ
పట్నములోనీ - పెద్దబజారుకు - పరుగునచేరిందీ
దానిగుండానే - పోవాలిసొచ్చింది - గమ్యస్థానానికీ
యింతలోగనే - పోలీసువాళ్ళూ - యిట్టేకన్నారూ
యేవూరునీదీ - యేపల్లెయంటూ - బండీనియాపారూ

వ॥ అప్పుడు తడుముకోకుండా,

యేమండిబాబూ - యేమికావాలీ; - యాపిలుపళ్ళవియూ ?
మామిడిపండ్లూ - మంచిరకంలూ - పుచ్చుకొందురేమీ ?
బెండకాయలూ - వంకాయలవియూ - బాగుగయున్నావీ
టోమేటోలూ - సీమరకంబూ - తీసుకొందురేమీ ?
చెప్పనునేనూ - వేడుకబేరం - సరుకునుజూడండీ

వ॥ యిట్లు అడిగి,

మామిడికాయను - అందరికిచ్చెను - ముక్కలుగోసేసీ

---

*విషాన్నిగ్రుచ్చి

చిందులువేస్తూ - జపానువాళ్లూ - చక్కగతిన్నారూ
యాపిలుపళ్ళూ - చేతికివ్వగా యిట్టేతిన్నారూ

వ॥ తింటూండగా, కూరగాయలు తీసుకోరా అని అడిగి,

వెళ్లిపోదునూ - డబ్బులుయిస్తే; - యెండెక్కుతోందండీ
అడగంగానే; - అవ్వానీవూ - అమ్మకోనినాంక
వస్తావుకదూ - యీదోవనేనూ - *అప్పుడుయిస్తామూ

వ॥ అన్నారు,

జపానువాళ్ళూ - అవ్వపోగనే - చతికిలబడ్డారూ
సీమకోడిలా - కిక్కురుమనకనః - చచ్చిపూరుకోనిరీ ! ॥భళాభళీ॥
తూటాలుఅన్నిటి - పంచిపెట్టేసీ - త్రోవనపోతూనూ
జపానువాడీ - రైల్వేస్టేషను - దగ్గరయాపిందీ
టైముబాంబునే - చేతనుబట్టెను కాయలమ్మముసలీ !
వళ్ళోఁదాన్నీ - కనపడకుండా - వుంచేసిందండీ
మెల్లగతానూ - బండినిదిగియూ - ముందుకుబోయిందీ
టిక్కెట్టిచ్చే - రూముక్రిందనున్న - కంతొలోదూర్చిందీ
పిచ్చిముండవలె - చల్లగతానూ - బండినియెక్కిందీ
ఛోఛోయంటూ - బండినియామే - తోలుకుపోతూందీ

వ॥ యీామె వెళ్లినాక,

స్టేషనుగీషను, - యెగిరిపాదిరా - టైముబాంబుప్రేలీ
వెళ్ళుచువెళ్ళుచు - జపానువాడీ - మంచిరోళ్ళయొక్క
భావినిజూసీ - విషాన్నిజల్లీ - చక్కాపోయిందీ
మర్నాడుచచ్చిరి జపానువాళ్ళూ - ముప్పైనల్గురగా
చాటుయుద్ధమూ - యిద్వేధంబుగా - చేస్తూయున్నాదీ
అన్నిచోట్లనూ - గెరిల్లాశాఖల్ - అమర్చియుంచిందీ
గెరిల్లాలంటే - యెవరోయనుకొని - మదినియెంచకండీ
గెరిల్లాలంటే - పేదలైనయా - ప్రజలేసుమ్మండీ

---

*ఉత్తదే! మంచిమంచి కాయలుపండి వున్నాయిగందా, అవి అమ్మి డబ్బులు తీసుకొస్తే అవిగూడా తీసుకుందామని వీళ్ళు గుటకలు మ్రింగటం ! (వూహ)

శత్రువుయొక్క - తిప్పలు ప్రజలూ - సహించలేకానూ
శత్రువు పైనను - యెల్లవేళలా - చాటుదెబ్బతీసీ
క్రూరుడైనయా - విరోధిజంపగ - గెరిల్లాలంతా
సర్వవిధములా - ప్రయత్నింతురూ - సంతసమందగనూ
తప్పర్థంబూ - యెవరోయనుకోని - తీసుకోబోకండీ

వ॥ యీ గెరిల్లాలు,

యెప్పటికప్పుడు - యుద్ధవార్తలూ - వింటూయుంటారూ
జాతీయసేనకు - సాయముతామూ - చేస్తూయుంటారూ
విజ్ఞానాన్నీ - ప్రజల్లోనా - వెదజల్లుతుంటారూ
సంఘటితంగా - చైనాప్రజలను - చేర్చుకోనివచ్చీ
జపానువాళ్ళను యేరీయేరీ - చంపుతుయుంటారూ
ఇదంతయూనూ - విన్నదియండో - *మదాముజంగ్ కైషేక్
విన్నవెంటనే - భూలోంగుసతినీ - ఆహ్వానించిందీ
ఆహ్వానించీ - టీపార్టీనీ - అమరికజేసిందీ
యేతెంచారూ - టీపార్టీకి - వెయ్యిమందిపైగా
ఘుంకింగులోనీ - మహిళామణులూ - చోద్యంబుగతామూ

వ॥ ఒక యెత్తైన ♦ ప్లాట్ఫారంమీద

రెండుకుర్చీలూ - వేసివున్నయీ - రంగులురంగులుగా
ఒక్కదానిలో - కూర్చున్నాదీ - మదాముజంగ్ కైషేక్
ఆమెప్రక్కనే - రెండవకుర్చీని - మదాముభూల్యోంగూ
అలంకరించింది - అందరుయపుడూ - ఆశ్చర్యమందగనూ
"అరవైయేండ్లా - ముసలిదానికి - యింతహంగుయేమీ !
జంగ్ కైషేకూ - భార్యప్రక్కనా - కూరుచుండులేమీ"
వింతనందిరీ - ఆవిధమ్ముగా - వచ్చినస్త్రీలంతా
మదాము'జంగూ' - టీపార్టిఅయినాక - మాతాభూల్యోంగునూ
పరిచయమిట్లూ - చేసినాదిగా - పొందుమీరతానూ
"దేశంకోసం - మానంకోసం - త్యాగముజేస్తోందీ

---

*చైనాసర్వసేనాని 'జనరల్ లిజోమ్ జంగ్ కైషేక్' భార్య.

♦ఇక్కడి అర్థం 'సభావేదిక'

ప్రజాస్వామ్య - సూత్రముమీదనె - పోరాడుచున్నాదీ
ఫాసిజానికీ - వ్యతిరేకంగా - పడుచునుండెకష్టం
గెరిల్లాలా - నాయకురాలు - వీరమాతయండీ
అర్తనైయేండ్లా - వృద్ధాయీ మే - మాతాఘ్యాఓంగూ"

వ॥ ఇలా యెరుకపఱిచి, గెరిల్లాతరిఫీదును అందరికీ యివ్వటానికి 'ధన సాయం' చేస్తానని ఘ్యాఓంగుతో చెప్పింది.

సభకువచ్చినా - మహిళామణులలా - చాలామందితామూ
చేరెదమనియూ - గెరిల్లాలుగ - పేర్లనుయిచ్చారూ
మునిమునీనవ్వుల - సభయంతటూ - ముగిసిపోయినాదీ

వ॥ యీమెను యిట్లా,

దేశమంతయూ - గుర్తించిందీ; - ధీరురాలుఘ్యాఓంగ్
మాతాఘ్యాఓంగ్ - నామంబంతా - మారుమ్రోగినాదీ
ఘ్యాఓంగుయొక్కా - పేరునువినగా - జపానువాళ్లాకూ
సింహస్వప్నమే; - ఫాసిష్టువాళ్ళకు - ఘ్యాఓంగంటేనూ
అన్నమువాళ్ళకు - సయించదండీ - అపర్నెయుంటారూ
తిన్నయన్నమో - డోకులగుండా - బయటకువస్తాదీ

వ॥ యెవ్వరైనా 'అరుగో'రా ఘ్యాఓంగ్ వస్తున్నదని'యంటే జపానుసైనికు లేమిజేస్తారు ?,

చేతిలోయున్నా - రైఫిళ్ళన్నియు - క్రిందనుపారేసీ
చేతినయున్నా - తుపాకులన్నీ - భూమినివదిలేసీ
తూర్పుదిక్కునకు - తిరిగియుతామూ - *మోరలుపైకెత్తీ
రక్షించవమ్మా - రక్షించవమ్మా - మాతాఘ్యాఓంగో
వేసికొందుమూ - చెంపలుబాగా; - విడిచిపెట్టుతల్లీ

వ॥ నీయొక్క,

బిడ్డలమమ్మా - ఘ్యాఓంగుమాతా - కాపాడుమమ్మలనూ
దణ్ణమునీకూ - పెడతామమ్మా - ధీరమాతనీకూ
ఇష్టంబుగా - మదాముఘ్యాఓంగ్ - విరోధివర్గమునూ
నసాశానికి - అంటేటట్లూ - తిప్పలుపెట్టుచునూ

---

*ముట్టెలు (మూతులు)

చెవికిచక్కగా - చేటలుగట్టే - సైసైయంటూనూ
ఆడిస్తువుంటే - ఫాసిష్టువాళ్ళకు - అదురుబుట్టినాదీ
మూలనుయున్నా - ముసలిముండరా - మాయలుజేస్తోందీ
వ॥ అందువల్ల 1940 లో, జపాన్ ఫాసిష్టుప్రభుత్వం 50 వేల రూపాయిలు,
ముసలిదానినీ - పట్టగతామూ - ముద్దుగిస్తుమంటూ !
గొంతులుబొంగురు - పోయేవరకును - కాట్లకుక్కలాగా
మొరిగారుగాని - యిప్పటివరకూ - 'మాత' చిక్కలేదూ !
వీళ్ళయబ్బచేతనే - కాదురుభాయీ - అమెనుపట్టగనూ
వీళ్ళతాతవల్లనూ - కాదురసోదర - ఆమెనుపట్టగనూ
వ॥ యెందువల్ల ? —
యింటిఆడదినియూ - యింటివాసమూ - లెక్కజూచురకమూ
తల్లిపాలనూ - త్రావియుతల్లీ - రొమ్ముగ్రుద్దురకమూ
యెంగిలికూళ్ళను - కుడిచేవాళ్ళూ - యిప్పటిచైనాలో
యెందువెదకినా - మచ్చుకైననూ - లేనేలేరండీ
వ॥ అందువల్ల,
అప్పటినించీ - నేటిరోజువరకు (దాక) - ఆమెదొరకలేదూ
యింకా ఆమే - బ్రతికేయుందీ - యుద్ధముజేస్తూందీ !
* అరవైరేళ్ళా - ముసలిముండయొక్క - సాహసకార్యాలూ
చక్కగజూసీ - మనమంతానూ - సిగ్గుపొందవలెనూ

---

* యీమెకు 1942 కు 66 యేండ్లు ! యీమెజేసిన పనులన్నీ లెక్క వ్రాసీ యుంచింది. 1939 ఏప్రిల్ వరకూ యీమెదళం, 5000 మంది జపాన్ సిపాయిలను ఆఖరుజేశారు. 6000 తుపాకులు పట్టుకున్నారు. 150 మరఫిరంగులు వశంజేసికొన్నారు. 100,000 తూటాలు కాజేశారు. యిప్పటికి యింకెన్నిజేశారో ! ఈమెను చైనీయులు ' మమామస్క్వటో ' అంటారు. అంటే యీమె పొట్టిగా, సన్నగా, ఈగల్లోకి దోమలాగా, చిన్నగా, ఉఫ్ అంటే యెగిరిపోయేట్లు వుంటుంది. 'కాగ్సల్సు' అనే పత్రిక్కి రాస్తూ, ఎస్. జెన్నింగ్సు యిలా అన్నాడు. " పాంగేనించి ఘుంకింగువరకూ యీమెను యెరుగనివారులేరు. యీమెక్రింద వేలకువేల గెరిల్లాలు పనిజేస్తున్నారు."

శ్రీ వేను ...
... (కృష్ణా)

మనసునదలచి - మనమందరమూ - ముందుకుబోవలెనూ

వ॥ ఇప్పుడు యీమె శిష్యుండైనట్టియూ, గెరిల్లాల ఒక శాఖకు నాయకుడైనట్టియూ, ఛింగిస్‌ఖాన్ యొక్కయూ, అతని కుమారుడగు ఖాదర్ (పదిరేండ్లవాడు) యొక్కయూ గెరిల్లాయుద్ధాన్నిగూర్చి తెల్సుకుందాం. ఉత్తరచీనాలోని; ఒక పట్టణంలో.

* ఛింగిఖ్‌స్థానసె - వాడున్నాడూ - చిల్లరవ్యాపారీ
యేదోయింతా - వ్యాపారము తో - జీవిస్తుయున్నాడూ
వో చిన్నకొడుకూ - ముగ్గురుకూతుళ్లు - వున్నారు అయనకూ
పెద్దపిల్లకూ - పెళ్ళయిందండీ - కడముయిద్దరికీని
సంబంధమాయన - పెళ్లిజేయగా - చూస్తూయున్నాడూ
చురుకైనవాడూ - అందరిలోకీ - చిన్నపిల్లవాడూ
యిల్లావుండగ - జపానువాడీ - విమానాలుచాలా
బర్‌బర్ మంటూ - వచ్చీవెంటనె - బాంబులువేశాయీ
వాటివల్లనే - చచ్చిపోయిరీ - వేలకొలదిగానూ
బాంబుదెబ్బకీ - మెడతెగిపోయీ - ఛింగిఖ్‌స్థానుభార్యా
చచ్చిపోయిందీ - అందర్నివిడిచీ - చిన్నవాణ్ణిగూడా
ఛింగిస్ ఖానూ - షాపుమీదనే - బాంబులుబడ్డాయీ
చిల్లరవ్యాపారి - సరుకంతానూ - చితికేపోయిందీ
తక్కినసరుకును - రౌడీవాళ్ళూ - దోచుకుపోయారూ
అన్నములేదూ - హారములేదూ - అందరికినియిపుడూ
అట్టేయుండిరి - రెండురోజులూ - అన్నములేకుండా

వ॥ యీయన అల్లుడు 'మహమ్మద్', ఆయన,
గెరిల్లాగా - పనిచేయుచుండెను - కోర్కెమీర తానూ
బాంబులుపడినా - సంగతియంతయు - అల్లుడు విన్నాడు
బయలుదేరెను - విన్నవెంటనే - మామగారిపట్ణం
కష్టముమీదను - చేరినాడుగా - మామగారియిల్లూ

---

* ఇతని పూర్వులది 'తురుష్కస్థాన్'. కొన్ని కారణాలచేత, యిప్పటికి షుమారు 150 యేండ్లక్రిందట యితని తాతముత్తాతలు అక్కడనించీ లేచివచ్చి చీనాలో నివాసమేర్పరచుకొన్నారు...ఇతను మహమ్మదీయుడు.

వ|| యింతలోనే ఛింగిస్‌ఖాను కుటుంబం యేమిచేస్తోంది ? చేతులు ముడిచి కూర్చున్నారా ? లేదు,

గాయాలుపడ్డా - వారికితామూ - కట్లేగట్టేరూ
బాధలుపడుతున్న - వారికితామూ - పరిచర్యజేశారూ
భయపడుచున్నా - ప్రజలను తామూ - భయపడవద్దనుచున్
సోదరభావము - ముప్పిరిగొనగా - చక్కగజెప్పేరూ
అన్నములేదూ - పానములేదూ - ఆరునాళ్ళనుండీ
మంచినీళ్ళుయిన్ని - గొంతుల్లోబోసీ - మంటనుదీర్చేరూ

వ|| బావ (మహమ్మద్) రాగా,

బావనుజూసీ - చిన్నవాడు తాన్ - బలేశక్తితోనూ
బావా బావా - బావా యంటూ - బావ భుజముమీద
గుల్లంయెక్కి - కుర్రవాడు తాన్ - గంతులువేశాడూ
చిక్కిపోయాడూ - అన్నపానములేక - చిన్నవాడు ఖాదర్
అందరు♦ఆయన్ని - చుట్టుముట్టేరూ - ఆయిపోయిందంటూ
అందుకాతడూ - యేమిజెప్పెనూ - అధైర్యపడకనుచున్
"అయ్యిందియేమో - అయిపోయిందీ - యెందుకు యీగోలా ?
సౌఖ్యంబుతోనూ - వుండబోదుమా - చిరకాలంబూనూ ?
యేదోయొకటీ - దీనికిమంమూ - యిప్పుడు చూడాలీ
చేరగమీరూ - గెరిల్లాలుగ - చక్కగ రారండీ
దోపిడిగాండ్రను - చైనానుండీ - తరిమివేయుదామూ
అంతవరకునూ - మనకందరికీ - అన్నములేదయ్యా
కష్టసుఖాలూ - వుండబోవుగా - కలికాలంబూనూ
బ్రతికితిమంటే - స్వారాజ్యంబును - పొందుదాముమనమూ
చచ్చితిమంటే - స్వర్గానికేనూ - చేరిపోవుదామూ
చచ్చితిమంటే - మనపిల్లలంతా - సుఖముగవుంటారూ
యింతేగానీ - యేడుస్తువుంటే - యేమిలాభమయ్యా"
అని యీవిధముగ - నచ్చచెప్పివార్ని - వెంటదీసికోనీ
గెరిల్లాలుండే - చోటుకుఅందర్ని - తీసుకుపోయాడూ

♦ ఆల్లుని (మహమ్మద్‌ను)

చైనా గెరిల్లా యోధులు

పట్టములోని - పీడితులైనా - పౌరులు అందరునూ
మహామ్మదువెంటా - బయలుదేరిరీ - మాతృభక్తితోడన్
స్వాతంత్ర్యయోధులు - వీరినిచూడగ - సంతసించినారూ
ఆనందంతో - అందర్నియపుడూ - ఆహ్వానించారూ
*చిరంజీవిని - యెత్తుకుతామూ - చిందులువేశారూ
ఫలాలుకొన్ని - రొట్టెలుయిన్ని - వారికియిచ్చారూ
అన్నంతిన్నా - తర్వాతవారూ - అందరుగూడేరూ
అంతాగూడీ - కర్తవ్యాన్ని - ఆలోచించారూ

వ॥ వీరికి 'ఛ్యూటేంగ్ సతి' గెరిల్లాట్రయినింగును యిచ్చింది. ఆమెక్రింద శిక్షణబొందినవారే వీరంతా! ఛ్యూటేంగ్, ఛింగిస్ ఖానుకి, అతని బిడ్డలకూ, తక్కినవారికీ, మోటారుసైకిల్ త్రొక్కుట, మరతుపాకీ, రైఫిల్ కాల్చుటా, కత్తీ, కర్రా సాధనముజేయుటా, గుఱ్ఱపుస్వారీ, కొండలుయెక్కుటా, దిగుటా, వాగులుదాటుటా, మారువేషము వేయుటా, దొంగపోటుగా విరోధికైబడుటకు కావలసిన వ్యూహములూ, మొదలైన గెరిల్లాశిక్షణ బాగాయిచ్చింది. శిక్షణబొందినవారు శాఖోప శాఖలుగా యేర్పడి, ప్రచారంచేస్తూ ప్రజలకు 'గెరిల్లాతరిఫీదు' యిస్తారు. పట్టణాల్లోనూ, పల్లెల్లోనూ బహిరంగంగా శిక్షణబొందటానికి వీల్లేదు గాబట్టి చాటుగా తయారౌతారు. యీ గెరిల్లాలంతా పగలు మారువేష ములతో తిరిగి శత్రురహస్యాలు గ్రహించి, అదనుచిక్కినపుడు వైరిని దుంపతెంచి గంపకెత్తుతారు. ఒకసారి,

'ఛింగిస్'యూనూ - అతనియొక్కా - మొదటికూతురూనూ
జపానాక్రమిత - చైనాలోనీ - సలంబునకుబోయీ
శత్రువుయొక్కా - రహస్యంబులూ - తెలిసికొనియురాగన్
నియమించబడిరీ - అప్పుడుతామూ - నవ్వుచుశీఘ్రముగా
బ్రాందీయమ్మే - బంట్రోతులుగా - వేషాలువేశారూ
దగ్గరయున్నా బ్రాందీబుడ్లను - తట్టలోవేశారూ
తాన్ వచ్చేదునంటూ - చిరంజీవియే - మారాముజేశాడూ
సరేయనుకొనీ - వెంటదీసుకూ - చిన్నవాణ్ణిగూడా

* 'ఖాదర్' ముద్దుపేరు.

డొంకలు, పుట్టలు - చెట్టులుచేమలు - తామేదాటేరూ
వాగులుయేరులు - నదులునుదాటియు - విప్లవవీరులుగా
పట్నముబోయే - త్రోవనువారూ - పోతూవున్నారూ
వ॥ అక్కడికి చేరికొని,

బ్రాందీయంటూ - వోడ్కాయంటూ - బజార్లతిరిగారూ
*చివరియొకొక్క - జపానువాడీ - స్టేషనుముందుగనూ
సారాయింటూ - కేకలువేస్తూ - చల్లగపోతూంటే
♦'స్లేవ్'అంటూ - పిల్చాడువారిని - జపానువాడొకడూ
పెద్దకూతురును - ప్లానుప్రకారం - బజార్లోయుంచేసీ
జంకులేకనూ - ఛింగిస్, ఖాదర్లు - స్టేషనుజొచ్చారూ
యెనిమిదిమందీ - జపానువాళ్ళూ - అందులోయున్నారూ
మిగతావాళ్ళూ - డ్యూటీమీద - తామేవెళ్ళేరూ
మత్తునుగలిపిన - వోడ్కాసారా - ఛింగిస్ఖానపుడూ
యెనిమిదిమందికి - యిచ్చేడండీ - యిడవకుండగానూ
అప్పుడుయెట్లా - యెలాగున్నరు - జపానువాళ్ళయితే
డోసుమీదన్ - డోసువేస్తునూ - దమ్ముకునులాగుచునూ
గుటకలువేస్తూ - మత్తుకళ్ళతో - నిషాగేవున్నారూ
కనిపెట్టేడూ - మంచిసమయమూ - ఛింగిస్ఖానపుడూ
దగ్గరవున్నా - డ్రాయరులోనీ - దస్తానుదీశాడూ
దస్తానుదీసీ - బజార్లోవున్నా - బిడ్డకుయిచ్చేడూ
అంతేగాకా - నూపరెంటుయొక్క - వుత్తరంలోయొకటీ
తోలుపెట్టెలో - దొరకగ దానిని - దబ్బునదాచాడూ
చిరంజీవితా - నేమిజేసెనూ - చిత్రముగానపుడూ
పిస్తోలుయొక్కటి - చూసేడండీ - మేజాబల్లమీదా
పిస్తోలుదీసీ - తండ్రికితానూ - పొందుగయిచ్చాడూ
పిస్తోల్కుబదులుగ - చిరంజీవితాన్ - చిచ్చుబాంబుయొకటీ

---

*వారు చేరవలసినచోటు అదియే! (పోలీస్ స్టేషన్)

♦ఆక్రమిత చైనాలోనివార్ని, యీ జపానోళ్ళు 'స్లేవ్' (బానిసా) అని పిలుస్తారు!

సొరుగులోపలా చప్పుడుగాకను - చక్కగపెట్టేడూ
ఒక్కక్షణములో - యీపనియంతయు - జరిగిపోయినాదీ
మెదలకుండగా - మెల్లగతామూ - మత్తుగవున్నట్టి
జపానువాళ్ళూ - చూడకముందే - చేరిరి బజారుకూ
చల్లగతామూ - వచ్చినట్లోవను - స్వస్థానానికేగీ
జరిగినసంగతి - చెప్పిరియందరు - చోద్యముజెందేరూ
వీరువెళ్ళినా - తర్వాతవాళ్లూ - జపానుపోలీసులూ
చిచ్చుబాంబుప్రేలి - గాయాలుపడిరీ - చచ్చినోళ్ళుగాకా
దేముడాయంటూ - యేడ్చిరివాళ్ళూ - దస్త్రాలన్నీపోగా
ఛింగిస్ ఖానూ - తీసుకువచ్చిన - దస్త్రాలలోపలనూ
బాగుగమిక్కలి - యున్నాయండీ - * ప్లానులు అన్నియునూ

వ॥ ఛింగిస్ ఖానువాళ్ళు తీసికొచ్చిన, "రేపుయిక్కడికి 10 మైళ్ళదూర ములోయున్న నదినిదాటి మన సైన్యాలు వెళతాయిగాబట్టి చుట్టుప్రక్కల అడ్డంకులురాకుండా పారాయివ్వాలని" సూపరింటుకు వ్రాయబడిన జాబులోవుంది. అది జపాన్ హైకమాండ్ వద్దనించివచ్చింది. ఆనదినిదాటడానికి,

ఒక్కటంతెనే - వున్నాదండీ - ఒక్కగాను ఒకటీ
బ్రిడ్జినియిపుడూ - పడగొట్టగనూ - బలెబాగుండునూ
కామ్రేడ్స్! యెవ్వరుపోదురో - అందరిలోనా - చేతులుయెత్తండీ
ఛింగ్ స్ యొక్కా - చిన్నపిల్లవాడు - చేయినియెత్తేడూ ॥భళాభళీ॥
ఛింగిస్ యొక్కా - రెండోకూతురు - చేయినియెత్తిందీ ॥భళాభళీ॥
అందరుదానికి - యిష్టపడిరిగా - ఆలింగనముచేసీ
చిరంజీవిని - అందరుతామూ - చెక్కిలిముద్దాడి
అక్కాయివెంటనె - పంపారండీ - వార్షమొందగానూ
జానీయంటూ - చిరంజీవికీ - శ్వానమొకటిగలదూ
జానీయంటే - చిరంజీవియొక్క - చిన్నతమ్ముడండీ
పెద్దపులిలాంటిది - జానీయండీ - పగతురబల్లెంబూ
ట్రయినింగుబాగా - యిచ్చారండీ - చురుకుగలదిజానీ

---

* జపానోళ్ళ రహస్యాలు.

వాసనబట్టియు - పేల్చేస్తాదీ - వైరివాళ్ళనెపుడూ
పరాయివాణ్ణీ - చూసిందంటే - పగలదీసివేయుఁ
జపానువాళ్ళను - వాసనజూసీ - చిత్రంగపడతాదీ
జానీనితానూ - వెంటదీసుకూ - చిరంజీవియపుడూ
అక్కయ్యతోనూ - పయనమయ్యెనూ - అక్కజమొందగనూ
రొట్టెలుయిన్నీ - మూటనుగట్టిరి - అన్నముతో గలిపీ
సాయంత్రానికి - ♦గమ్యస్థానమూ - చేరుకొనిరివారు
బ్రిడ్జిమధ్యలో - పెట్టేరండీ - ప్రేలుడుబాంబూనూ
తీగను బిగించి - *ఆరేత్రియక్కడే - నిద్రబోయినారూ
మర్నాడు ప్రొద్దున - జపానువాళ్ళు - మాటలువిన్నారూ

వ॥ అప్పుడు ఖాదర్ అక్కయ్య (అజీజే).

బ్రిడ్జిచాటున - చిరంజీవినీ - పంపించిందండీ
†రేవురెుక్కా - గట్టుకుబోయీ - బట్టలు దీసేసీ
గుంజాతుయున్నది - ప్రపంచవిషయాల్ - తనకు తెలియనట్లూ
యింతలోగనే - జపానువాళ్ళు - యిట్టేవచ్చారూ
రావేపిల్లా - అంటూవాళ్ళు - ఆమెనుపట్టుకొని
అందరి మధ్యలో - తీసుకుపోతూ - వంతెనచేరారూ
యిదియంతయునూ - చిరంజీవితాన్ - కళ్ళనెజూశాడూ
అందులోబడతాది - మాటనొక్కితే - అక్కయ్యగూడానూ
నొక్కకపోతే - దేశానికతడూ - ద్రోహమెజేస్తాడు!
వచ్చే వచ్చే - యేడ్పునుతానూ - గుటకలుమ్రింగేడూ
అక్కయ్యమీదా - ప్రేమచేతనే - ఆవురుమన్నాడూ

♦ నదివద్దను

* యెందుకంటే వారు బ్రిడ్జిపడగొట్టి వెళ్ళిపోతే, రేపు జపానోళ్లు వచ్చి యింకోత్రోవను పోవచ్చు. అందువల్ల అక్కడేయుండి, వాళ్ళంతా బ్రిడ్జియెక్కినాక బాంబును ప్రేలగొట్టాలనుకొన్నారు.

† ఆమె అట్లా దాక్కోకండా గుడ్డల గుంజాతూంట యెందుకంటే మాటనుబట్టి బ్రిడ్జిచాటునయున్న ఖాదర్ని, నరపశువులైన జపాన్ఫాసిస్టులు యీమె అందంవల్ల, మోహితులై చూడకుండా వుండటానికి!

యీలోపలనే - జపానువాళ్ళూ - బ్రిడ్జియెక్కారూ
వన్......టూ......త్రీ
మీటనుమెల్లగ - నొక్కేడండీ - చిరంజీవిఖాదర్
ప్రేలిందండో - ఢాం ఢాం అంటూ - ప్రేలుడుబాంబంతా
అక్కయ్యతోటీ - అందరుగూడా - అందులోబడ్డారూ
ఫెళఫెళమంటూ - ఫెళఫెళమంటూ బ్రిడ్జీవిరిగిందీ
నీళ్ళనుమ్రింగేటి, నీచులుకొందరు,
బుటకలువేసీ, ఫాసిష్టుపందలు,
ప్రజలమాడ్చగా, బయలుదేరినా,
ఫలమిదియంటూ, పారేటియేనూ,
కుయిక్కుమనకును, కడుపులోదాచిందీ ॥భళాభళీ॥
శవాలుఅన్నీ - నదిలోపోతయ్ - చిక్కురువొక్కురుగా
తనకులేదనీ - అక్కయ్యయింకా - దుఃఖముపోతాడూ
తల్లిలేదనియూ - ఖాదరు తానూ - దుఃఖముపోతాడూ
జపానువాళ్ళూ - చచ్చినందువల్ల - సంతోషపడ్డాడూ
వ॥ యింటికివచ్చి,
సంగతియంతా - చెప్పేడండీ - చిన్నపిల్లవాడూ
వీరనారీయందు - సానుభూతిని - తెల్పటానిక్కగానూ
అందరుగూడా - అయిదునిమిషాలూ - మౌనముదాల్చారూ
వో ప్రాణంపోతే - వెయ్యిప్రాణాలూ - పోయినాయియంటూ
అందరుగూడా - హర్షమొందిరీ - అట్టివేళలోనా
వ॥ యింకోసారి ఖాదరూ, అతని మూడో అక్కయ్యా, జానీ (కుక్క) ఓగ్రామం వెళ్లేరు. అప్పుడక్కడ యేమి జరుగుతుందయ్యా అంటే,
జపానుసైన్యం - నానాఘోరము - చేస్తూవున్నాదీ
యిళ్ళల్లోనీ - ఆడవాళ్ళనూ - బయటకీడ్చినారూ
చేతికిచిక్కిన - స్త్రీలనుఅందర్నీ - చెరిచినారుతల్లీ
గుడ్డలాకుగా - జపానువాళ్ళూ - కిరసనాయిలుపోసీ
నిప్పంటించీ - నుంచోబెట్టీ - నవ్వుతుయున్నారూ
బేయొనెట్లతో - శరీరమంతా - పొడిచినారుతల్లీ
చూచేడండీ - దీనినంతయూ - చిరంజీవితానూ

జాబుయొక్కటీ - వ్రాసివెంటనే - జానీమెడలోనా
పొందునగట్టీ - తండ్రియొద్దకే - పంపించివేశాడూ

వ॥ తర్వాత అక్కడ (ఒకచోట దగ్గరగానే),

తొమ్మిదినెలలా - గర్భిణియొక్కటి - తడబడుచూనూ
యిల్లుఅంతయూ - కాలుచునుండగ - యింటిలోనయున్నా
వస్తువులానూ - తీయనుబోగా - వచ్చిరిసైనికులూ
డాసినారురా - గర్భిణిస్త్రీనీ - ద్రోహులువాళ్ళంతా
జపానువాళ్లూ - ఆరుగురయితే - చెరిచినారుతల్లీ
గుండెమీదనూ - బాకులతోనూ - కుమ్మినారుతల్లీ
బాకునుదీసీ - పొట్టనుగోసీ - ప్రేగులుందీశారూ
బిడ్డాయంటూ - గర్భిణియంతట - ప్రాణమువిడిచిందీ
పొట్టలోనియూ - శిశువునుదీసీ - బాకుకుగ్రుచ్చారూ
నవ్వుతుప్రేలుతు - శిశువునుముక్కల్గ - నరికినారుతల్లీ
చిత్రవాధనే - చేసినారుగా - శిశువునుఓతల్లీ
నిరాయుధులా - అయినవారినీ - నరికివేయుచుండ్రీ

వ॥ యిదిజూచిన అక్కయ్య యికవుండలేకపోయింది. జపానువాళ్ళని యెదిరించడానిక్కి, యిది సమయంకాకపోయినా, ఆ అనాథల రక్తపాతం చూసేసరికి

గుండెలుఅమెకు - ఆగలేదుగా - కళ్ళెర్రజేసిందీ ॥తళాతళి॥
చేతిలోనియూ - పిస్తోల్ బెట్టి - శిశుహంతకులానూ ,,
ముగ్గుర్ని జంపింది - రోషముతోనూ - మేనుతెలియలేదూ ,,
తూటాల్ ఖాళీ - అయ్యినగానీ - ధైర్యముజేసిందీ ,,
రాళ్ళతోతానూ - దారిలేకనూ - రువ్వుచుయున్నాదీ ,,
చిరంజీవియొక్క - అక్కయ్యానూ - జపానుసైనికులూ
వొడిసిపట్టిరీ - కుక్కలు, పందులు - వొక్కసారిగానూ
యేమియూతోచని - చిన్నవాణ్ణియొక - చెట్టుకుగట్టేసీ
కొరడాల్ తోనూ - చావబాదిరీ - క్రూరులువాళ్ళంతా
అక్కయ్యాయొక్కా - వస్త్రములన్నీ వల్చిపారవేసీ
మానభంగమే - చేశారండీ - మూర్ఖులువాళ్ళంతా
మహమ్మదీయా - బిడ్డనువాళ్ళూ - మానముచెరిచారూ

బాయొనెట్లతో - పొడుస్తూవుంటే - జపానోడియొక్కా
తుపాకిలాగీ - తూటల్ బెట్టీ - ట్రిగ్గరునొక్కిండీ ॥భళాభళీ॥
గుండుదెబ్బతో - చచ్చారండీ - గురగురమంటూనూ ,,
తుపాకిలోని - తూటాలిప్పుడు - తరిగిపోయినాయీ
తుపాకియొక్కా - మడమనుత్రిప్పీ - యిద్దర్ని కొట్టగనూ
నల్గురువచ్చీ - పట్టియామెనూ - గడ్డియింతదెచ్చీ
గడ్డియంతయూ - చుట్టేరండీ - గాత్రమంతయూనూ
కిరసనాయిలూ - గడ్డిపైననూ - కుమ్మి వేసినారూ
నిప్పంటించీ - చిత్రముజూస్తూ - నవ్వుతుయున్నారూ
వ॥ యింతలోకే జానీ ఛింగిస్ ఖాన్ వద్దనుంచివస్తూ, చెట్టుకు కట్టబడియున్న,
చిరంజీవికే - చూచినాదిరా - చెట్టుమొందలులోనా
పక్కగంతులో - జెట్టుచాటుకూ - వచ్చిచేరినాదీ
మెల్లగవచ్చీ - కట్టులన్నియూ - ఛాయగవిప్పిండ్రి
చిత్రవధల్లో - మునింగియున్నా - జపానుపందూలూ
వీరినెవ్వరిని - చూడలేదుగా - యింకకొద్దిసేపూ
అక్కడయుండిన - కాల్చివేతురూ - అందువల్లతామూ
చాటునయున్నా - యింటిలోనికీ - చల్లగవెళ్ళేరూ
వ॥ తర్వాత అర్ధరాత్రివేళ,
గుర్రుమంటునూ - జపానువాళ్ళూ - కలలనుకనుచుంగ్రీ
హాతాత్తుగానూ - గెరిల్లాలూ - విరుచుకుపడ్డారూ
గెరిల్లాలూ - వచ్చినయలికిడి - జానీవిన్నాడీ
ముందువాళ్ళతో - చిన్నవాణితాన్ - తట్టితట్టిలేపీ
యిద్దరు యంతట - వచ్చిచేరిరీ - విప్లవవీరులలో
మబ్బులుబాగా - కమ్మినాయిరా - కళ్ళమూడకుండా
జపానువాళ్ళూ - నిద్రల్లోనా - యేమనియంటారూ?
దేముడో దేవర - అంటూవాళ్ళూ - దీర్ఘాల్ దీశారూ
చీకట్లోనా - కన్నులగానక - చిందులువేశారూ
తుపాకీలుంగా - చీకట్లోనా - కనపడలేదండీ ॥వహ్వా॥
గెరిల్లాలా - కత్తిదెబ్బతో - కార్యముకుదిరిందీ
మానసీయులా - గుండుదెబ్బతో - మత్తేవదిలిందీ

గెరిల్లాలూ - చురుకుగతామూ - * క్రూరుల, సైనికులా
మందుగుండుతో - చంపినారురా - మూడేవందలనూ
పసిబిడ్డలనే - చంపినయందుకు - ఫలమయిదియంటూ
పాపాత్ముల మరి - ద్రోహులంటునూ - ఫాసిస్టోళ్ళపైనా
గెరిల్లాలా - తుపాకీలుగా - కత్తులునూరేయీ
అప్పుడురెట్టా - యేలాగున్నది - చానీరోషముతో
చేతికిజిక్కిన - జపానువాళ్ళను చీల్చివేసినాది ॥ఛళాఛళీ॥
నోటికందినా సైనికుణ్ణిగా - రక్కివేసినాదీ ,,
కండల్ కండల్ - లాగినాదిరా - కుప్పల్ కుప్పల్ గా ,,
కోరలతోనూ - వ్రేగులులాగే - గుట్టలు వేస్తాదీ ,,
యీవిధంబుగా - పౌరుషంబుతో - యుద్ధముజేస్తూంది ,,
పారేపొయ్యే - జపానువాళ్ళను - ఛాఛామంటూనూ ,,
నిలవేసితానూ - గెరిల్లాలకు - అప్పగించినాదీ
యివ్విధంబుగా - రెండుపోటులూ - విరోధిసైన్యముకూ
తగిలాయండీ - యేమియుతోచక - త్రోవలేమిజేసీ
సలాముకొట్టూ - లొంగిపోయిరీ - జపానువాళ్ళంతా
అప్పుడుతామూ - గెరిల్లాలూ - యేమిజేసినారూ
†తినుబండారము, తుపాకులని,
మరఫిరంగులూ; మందుసామానూ,
రేడియొసెట్టులు, - రంపాలన్నిటి
చేతికందినా - వస్తువులన్నీ - చేతనుబట్టేరూ (ఛళాఛళీ)
ఖైదీల్ గానూ - చిక్కినవాళ్లను - కాల్చివేసినారూ

వ॥ తదనంతరం, ఆ చీకట్లో లైట్లతో,
అక్కయ్యవద్దకు గెరిల్లాలూ - వచ్చినారుతండ్రీ
మాడిపోయీ - మసెక్కిపోయీ - మట్టియైయున్నాదీ
అక్కయ్యానూ - గెరిల్లాలూ - అట్టేజూశారూ
పోయినదానికి - చింతించకనూ - భయంబువదిలేసీ

---

* జపాన్ సైనికులో
†జపానోళ్ళవి......

కాల్యాట్ చేసీ - మోసంతోటీ - చక్కగవెళ్ళేరూ

వ॥ చైనా కమ్యూనిష్టుపార్టీకి యీ♦ గెరిల్లాదళాలు, యెక్కడ యేదిజరిగిందీ, తాము యేమిచేస్తూన్నదీ మొదలగురిపోర్టులు యిస్తూవుండాలి! వారు దానికి తగిన సలహాలుయిస్తారు. ఓసారి ఛింగిస్‌ఖాన్ తమ రిపోర్టులుయిచ్చి తిరిగి వస్తోంటే......,

ఛింగిస్‌ఖానును - చాటుగపట్టీ - జైలులోనబెట్టీ
చిత్రావధను - అతనినిచేయగ - శాసించారండీ
మించిపోవగా - మూడురోజులే - మాడ్చేవేస్తారూ
యీవిషయంబును - పసికట్టేరూ - విప్లవవీరులుగా

వ॥ అంత యిక్కడేమిజేస్తున్నారు ? ఛింగిస్‌ఖాన్ యొక్క,

పెద్దకూతురు - భర్తయుగలసీ - ప్లానులువేశారూ
పెద్దకూతురు - వేషమువేసెను - భోగందానిలాగా
అల్లుడుతానూ - రబ్బర్లుగౌనులో - తయారయ్యాడూ
అవుసరమైనా - పనిముట్లన్నియు - అమర్చియుంచారూ
ఖాదర్‌భాయీ - జానీతోనూ - వెంటనెయున్నాడూ
ఇరువదియిద్దరు - గెరిల్లాలూ - వెంటనెయున్నారూ
చప్పుడుచేయక - త్రోవనుతామూ - చల్లగనడిచారూ
జైలూయొక్కా - బయటగోడకు చేరినారుభాయీ
ప్లానుప్రకారం - యెదరిత్రోవనా - వారుపోయినారూ

వ॥ కొందరు కాగ్రేమేడ్నుపోయి తంతితీగల త్రెంచివేశారు (యెందుకంటే ఒకవేళ యేదన్నా, బైటూళ్ళకీ వీరికి ఘర్షణజరిగితే, వాళ్ళు పైయధికార్లకు తెలియజేసి సైన్యం తెప్పించుకోకుండా) గెరిల్లాలుపోగా,

పెద్దకూతురూ - ఒక్కటెతానూ - మిగిలీయున్నాదీ
గేటుదగ్గరా - యిద్దరుయుండిరి - కాపలయిస్తూనూ
వాళ్ళదగ్గరకు - చేరిందండీ - వయ్యారముగానూ
యేవూరుపిల్లా - యెందుకువచ్చావ్ - అంటూ పోలీసూ
దగ్గరకొచ్చేడు - అందుట్లోనూ - త్రాగుబోతువాడూ
విషపునూదినీ - మెల్లంగానూ - వొంటిలోదించిందీ

♦వీరిలో మూడువంతుల కమ్యూనిష్టులే

యెందుకుపిల్లా - గిచ్చావుఅంటూ - (ించుకొన్నాడూ
మెల్లగవచ్చి - రెండోవాడూ - మేనినచెయ్యేయా
గుచ్చిందండీ - వాడికిగూడా - గిచ్చావెందుకంటూ
భుజాన్నిబట్టీ - గట్టిగయామెసు - పడగానులాగేడూ
కళ్ళుత్రిప్పుతూ - కాళ్ళుత్రిప్పుతూ - కులుకుచుయున్నాదీ
భోగముదానీ - వేషాలు తానూ - బాగాచూపిందీ

వ॥ జపానోళ్ళు,

కొంతకాలానికి - యిద్దరుగూడా - కూర్చొబడ్డారూ
జపానువాళ్ళూ - సందడిచేయక - చచ్చిపూరుకొనిరీ
అప్పుడు ఆమే - జపానుఫాసిష్టు - పోలీసులాయొక్కా
బొడ్డునయున్నా - తాళపుగుత్తులు - పొందికతోనపుడూ
చేతితో దీసీ - గెరిల్లాలా - చేతికియిచ్చిందీ
గేటునుదీసీ - లోపలకేగిరి - గెరిల్లాలంతా

వ॥ యిక్కడకూడా ఓ గేటువుంది. కునికిపాట్లుపడుతూ యిద్దరు కాపలా యున్నారు. వాళ్ళని కైమాజేసి గెరిల్లాలు మూడో గేటుదాటి, తలుపులుదీసీ, ఛింగిస్‌ఖానునూ యింకా యితర క్రామేడ్సు కొంతమంది వుంటేవారినీ విడుదలజేసి, 'జై క్రామేడ్స్' అంటూ వెళ్ళిపోయారు. మరొకసారి యేమిజరిగిందయ్యా అంటే,

జపానువాడీ - రైలుబండిగా - గోధుమబస్తాలతో
ఫలానిరైనున - యుద్ధభూమికీ - పోవుతాదియంటూ
రేపటిరోజున - వెళ్ళాలంటూ - గెరిల్లాలయొక్కా
గూఢచారులూ - చెప్పేరండీ - గూఢముగానపుడూ
చిరంజీవియే - బయులుదేరెనూ - ఛింగిస్‌ఖానుతోడన్
వారివెంటనే - వచ్చారండీ - వందమందియయితే
గెరిల్లాలూ - పయనమయ్యిరీ - కుక్కతోనుయపుడూ
పట్టాలకున్నా - మేకులుకొన్నిటి - పీకివేసివైచీ
డైనమెట్టును - పట్టాల్‌క్రిందా - కూరినారుభాయీ
యెప్పటిలాగనూ - మేకులన్నియూ - వుంచినారుభాయీ
బండియిక్కడా - తప్పుకుపోతే - పడగొట్టగానూ
రెండవచోటున - కొంతమంది తామ్ - ప్రేలుడుబాంబంతా

చైనా గెరిల్లా యోధులు

పెట్టేరండీ - యుక్తితోడనూ - బాగుగానుతామూ
దగ్గరలోనే - మాటనుబట్టీ - దాగొన్నారండీ
ఇంతలోగనే - బండియంతటా - ♦యిస్సురుమంటూనూ
చప్పుసుప్పులతో - రైలుబండియే - చక్కావస్తోందీ
వాగులు గుట్టలు - మిట్టలమీదుగ - వస్తూవున్నాది
బండిరాగనే - మాటనొక్కరీ - బాంబుప్రేలినాదీ
డైనమెట్టుయే - పొగలుజిమ్మనూ - ఢన్ ఢన్ మంటూనూ
ఢాభీయంటూ - రైలుబండియే - ధరణినిబడ్డాదీ
లోపలయున్నా - జపానువాళ్ళను - బయటకురాకుండా
యెక్కడివాళ్ళను - అక్కడగానే - యీడ్చికొట్టినారూ
డ్రైవరుగాణ్ణి - బయటకులాగిరి - చిరంజీవిజానీ
యేడ్పిస్తూనూ - డ్రైవరుగాణ్ణీ - యుండినాది జానీ
జపానువాడి - రక్తముజానీ - చవిజూస్తుందండీ
చప్పట్లుగొట్టుతు - హుషారుగున్నడు - చిరంజీవితోనూ
గోధుమలన్నీ - దోచుకొనిరిగా - గెరిల్లాలంతా
బండిలోనియా - సామానంతా - భుజాలపై వేసీ
ఛాలోయంటూ - స్వస్థానానికి - చేరుకొనిరివారు
పీడితులకునూ - సాయమువీరు - పొందుగజేస్తుండ్రీ
వీరంతానూ - జపానువాళ్ళను - వెతలబెట్టుచుండ్రీ
ప్రజానీకమున - ప్రచారంబునూ బాగచేయుచుండ్రీ
కూలీరైతులు - చాలామంది , గెరిల్లాలుగానూ
తిరిగిపోయిరీ - ఛింగిస్తానూ - గెరిల్లదళంబూ
అరువేలకూ - మించిపోయెనూ - బలపడిపోయారూ

వ॥ ఇట్లా వీరు వృద్ధియవుతున్నారు. మరొకసారి యేమిజరిగిందంటే,

వీరున్నటువంటి - జిల్లాలోనీ - విరోధిసైన్యంబూ
అంతయుగూడా - యుద్ధరంగముకు - అరిగినాదియంటూ
గెరిల్లాలూ - వెయ్యిమందియే - కదలియువస్తేనూ

♦ బండిలో బరువు చాలా వుంది.

‡ జిల్లాఆఫీస్ - ముట్టడించియూ - చేపట్టాఅంటూ
దానికియిపుడూ - జిల్లాలోనీ - దీనులు అందరునూ
తోడువత్తురూ - భయములేదనీ - గెరిల్లాలయొక్కా
గూఢచారులూ - తరిచిచెప్పిరీ - కొంతమందితోమూ
ఛింగిస్‌ఖానూ - కార్యవర్గమూ - చాలగతర్కించీ
అనుకూలమ్ముగ - యుండినందునా - అన్నిశాఖలకునూ
తెలియబర్చిరీ - ఫలానిరోజున - తప్పకుండతామూ
రావాలంటూ - వేర్వేరుగనూ - సాంకేతసలమునకూ
నిర్ణయించినా - తేదికందరు - విజయేచ్ఛతోనపుడూ
యేతెంచారూ - ప్లానుప్రకారం - జిల్లాఆఫీనూ
ముట్టడించిరీ - గెరిల్లాలూ - మోదముతోనపుడూ
ఖాదరుభాయీ - కుక్కతోడనూ - తోడుగయున్నాడూ
జిల్లాలోనా - యెదిరించవచ్చిన - శత్రువర్గమూనూ
నలిపివేసిరీ - నరహంతకులా - నవ్వుతూనుతామూ
దెబ్బకుదెబ్బా - తీసినారురా - ధీరులురాభాయీ
యీలోపలనూ - కొంతమందితోమ్ - యేమిచేసినారూ
జిల్లాలోపలి - తాలూకాలా - కేంద్రములన్నియునూ
ప్రజలయొక్కా - సాయముచేతను - పట్టుకొనిరిభాయీ
జిల్లాచుట్టూ - గెరిల్లాలూ - కావలయిస్తుండ్రీ
కూలీరైతులు - అందరుగూడా - కౌతుకంబుజెందీ
సంఘటితంగా - జిల్లాయంతయు - *వశముచేసికొనిరీ
ఛింగిస్‌ఖానును - జిల్లాయొక్కా - సోవియట్టునకునూ
అధ్యక్షునిగా - అందరుయపుడూ - యెన్నుకొనిరిభాయీ
జిల్లాలోపల - ప్రజాస్వామ్యా - సూత్రంబుమీదానూ
పాలనవచ్చెను - పేదలందరూ - భయంబువిడిచారూ

---

‡ జిల్లాముఖ్యపట్నం.

* ఈ జిల్లాలు చుట్టుపక్కలగూడా ఒక్కసారిగా తిరుగబడుటవల్ల వీరికి సులభంగా జిల్లాఅంతా వశమయ్యింది. తర్వాత కొన్నిజిల్లాలు సోవియట్లుగా మారిపోయాయ్ !

చైనా గెరిల్లా యోధులు

వ॥ అటుతర్వాత,

జిల్లాలోనీ - కూలీ రైతులు - అందరుగూడానూ
గెరిల్లాయొక్క - ట్రయినింగ్ బొంది - సైన్యమ్ముగజేరి
చైనాయంతయు - యీవిధమ్ముగా - శత్రువారినుండీ
తప్పించగనూ - ప్రాణములన్నిటి - ధారపోయుడంచునూ
పేదుతులైనా - అందరికినీ - పొందుగానుసాయం
చేయగముందుకు - రారండంటూ - ధింగిస్థానుయొక్క
♦పాలకవర్గం - ప్రకటించిందీ - ప్రమోదమొందగనూ
జిల్లాయంతయు - కట్టుదిట్టముగ - చేసివైచినారూ
పంచమాంగదళ - ముఠాలనన్నిటి - పొదుబెట్టినారూ
శ్రమికజీవులకు - కూడూగుడ్డ - చక్కగానుదొరకగ

వ॥ ఓసారి వీరున్నట్టి రాష్ట్రముయొక్క యువజన మహాసభ జరిగింది. దానికి ఖాదర్‌ను అధ్యక్షునిగా ఆహ్వానించారు. అప్పటికి ఆయనకు * పదు నాలుగుయేండ్లు. ఆమీటింగు జరిగినపట్టం జపాను ఆక్రమితచైనాలో వుంది. ఆసభలో ఖాదర్,

గంభీరంబుగ - చైనాలోనీ - కూలీ రైతులునూ
జపానువాళ్ళు - బారినిబడియు - పొందుచుండుకష్టం
దేశమంతయూ - యేవిధమ్ముగా - దగమవ్వుచుందో
దానికితమకూ - సరియైనట్టీ - త్రోవయేదివుందో
ఇట్టివేళలో - యువజనులంతా - యేమిచేయవలెనో
చెప్పుచునుండెను - విశదమ్ముగనూ - చైనాయువకులకూ

వ॥ అప్పుడు

చాటునయున్నా - యీసలంబునూ - జపానుఫాసిస్టులూ
రేవిధమ్ముగ - కనిపెట్టిరో - వెయ్యిమందివచ్చి
మెదలకుండనూ - వెంటనెయపుడూ - సభనుముట్టడించీ
ఖాదరుతోటే - యేబదిమందిని - అరెస్టుజేశారూ

♦పాలకవర్గం అంటే పెట్టుబడిదారీ పాలకవర్గంకాదు. ప్రజలచేత యెన్నుకొనబడిన సోషలిష్టుప్రభుత్వం!

*యీ వయసును జూసిమీరు ఆశ్చర్యపోతారుగదూ!

ఆరస్టుజేసీ - ♦స్పెషల్ వెధవకూ - అప్పగించినారూ
ఆవిఘవంకటు - కుర్చీలోనా - అట్టేగూర్చుండీ
లాలనగానూ - లోపలికుట్లుతో - యిట్లాఅడిగేడూ
"యేమబ్బాయీ - నిండాజూచిన - పదునాల్గేండ్లయినా
లేనేలేవూ - చైనాయొక్కా - పాలకులైనట్టి
జపానువాడిని - యెదిరించుడనుచూ - చింతయేమిలేకా
వేలమందిలో - పుపన్యాసమూ - యిచ్చుచుండినావూ?
స్వామిద్రోహమూ - చేతువ నీకూ - పాపభీతిలేదా?
చక్రవర్తులన - దేవునితోటీ - సమానమను నుడివీ
వినియుండలేదా - యోచనలేదా - పిచ్చిపిల్లవాడా!
ద్రోహముచేయకు - పాలకులకునూ - తప్పు తప్పు బిడ్డా!
పరలోకంబున - గతులుండవూ - పాలకద్రోహులకూ!
యెంచుకువచ్చిన - కష్టమునీకూ - ఐదువేలరూప్యం
వత్సరమ్మునకు - యిచ్చుచుందుమూ - వసతులచేకూర్చి
చావంటేనూ - భయంబులేదా - చిన్నపిల్లవాడా?
మీదేశమునకు - స్వాతంత్ర్యంబును - యిచ్చుటకునురాగా
మమ్ములనందర - యెదిరించనేలా - మీరంతాయిపుడూ
పాపులవిడిచీ - †పుణ్యాత్ములనూ - పొందుగానుంచేరు
ఒప్పుకొనకునూ - వుంటివనిన్నూ - కాల్చివేతురయ్యా"
జపానువాడూ - యీవిధంబుగా - ఖాదర్ భాయీనీ
లొంగదీసియూ - రహస్యంబులా - లాగిపట్టగానూ
మనినిబూనీ - మారేదుకాయంచు - ముద్దుగానుజాపన్
కామ్రేడ్ ఖాదర్ - యేమిజెప్పెనూ - రోషముతోనపుడూ
"ఒరేయ్ పందీ - ఫాసిస్టువాడా - వినర చెప్పుతానూ
బందిపోటువలె - మాచైనాలో - పట్టపగలుదూరీ
మాదేశస్థుల - మానధనంబుల - మాడ్చివేయుచుండీ
శిశువులవృద్ధుల - స్త్రీలను మీరూ - చంపివేయుచుండీ

♦స్పెషల్ ఆఫీసర్

† జపానుఫాసిస్టులు!

శ్రీ వెన్నెల గ్రంథాలయము
కొల్లిప్రోలు (కృష్ణా)

చైనా గెరిల్లా యోధులు

చైనాలోని - కూలీ రైతుల - బానిసలను జేసే
హాహాకారములు - మిన్నుముట్టగా - ప్రజలఆస్తులన్నీ
ఆర్తనాదములు - చెలరేగంగా - పండినపట్టికన్నీ
దోచుకొంటూనూ - పోవుచుమీరూ - చైనాదేశమునూ
మాడ్చివేయుచూ - మాస్వేచ్ఛనుగా - మంటగలుపుచుండీ
మాకందరకును - కూడులేకనూ - మాడ్చివేయుచుండీ
స్వాతంత్ర్యంబును - యివ్వటానికీ - చాలవస్తిమంటూ
చాటుమాటలను - చెప్పగమీకూ - సిగ్గుయేమిలేదా?
కాట్లకుక్కవలె - మాదేశంబును - కరచివేయుచుండీ
డబ్బునయిత్తుము - మాలోమీరు - త్వరగచేరమనుచున్
మానహీనుడా - మాతృద్రోహుడా - మాకుజెప్పవేలా?
ఫాసిస్టులంటే - కాట్లకుక్కలని - మాకుతెలియదేమీ?
పగలోకంబున - గతులులేవనీ - పొందుగజెప్పూచునూ
సోదరులైనా - వారినిమీరూ - చంపుటయెందులకూ?
కూడులేనియా - కూలీలనందర - కాల్చివేయుటేలా?
ప్రజలకుద్రోహీ - పాపిష్టివెధవా - మహమ్మదీయులనూ
దేశద్రోహులని - తలచితివంటర - త్రాగుబోతువెధవా?
చైనావలెనూ - భారతదేశం - చేపట్టగమీరూ
దొంగప్రచారము - చేయుచుండిరీ - భారతీయులంతా
ఫాసిస్టువాళ్లా - ద్రోహమంతయూ - బాగతెలిసికొనిరీ
తుకుతుకుగా - తన్నుతారురా - భారతదేశములో
నన్నుజంపినను - నాస్థానంబున - వేనవేలురారే
ఖాదర్ కామ్రేడ్స్ - పుట్టంగలరూ - ముస్లిముజాతంతా
జపానోళ్ళపై - పగదీర్చుకొననూ - కులకబోవరోరీ!
జపానుపందీ - యెంగిలివెధవా - చావువచ్చెమీకున్ ,,
ఆవిధంబుగా - చెప్పేడండో - పదువాల్గేండ్లఖాదర్
అప్పుడంతట - జపానువాడు - యేమిజేసినాడూ!
అందరినిపుడే - కాల్చివేయుడని - ఆర్డర్లిచ్చేడూ
వన్. టూ. త్రీ.
జపానుపందులు - వెంటనేయపుడు - స్వాతంత్ర్యయోధులనూ

కాల్చి వేసిరీ - అందర్నితామూ - క్రూరులుకుక్కలురా

వ: అప్పుడు ఆద్రోహి,

ఖాదరుభాయిని - అగ్నిగుండమున - కాల్చివేయుడనెనూ
జపానువాళ్లూ - ముస్లిముబిడ్డను - అగ్గినిగుండములో
నుంచో బెట్టిరి - మంటలంతటా - నాలికలనుగోశే
భగభగమంటూ - అగ్నియంతటా - ప్రజ్వరిల్లుచుండెన్
ఖాదర్ కామ్రేడ్‌ను - అగ్నియప్పుడే - కప్పివేసినాదీ
విప్లవవీరుడు - వీరసింహుడూ - విజయవిక్రముండూ
చైనాబిడ్డా - పసిబాలుండూ - సామ్యవాదిఖాదర్
ముస్లిముబిడ్డా - ఖాదరుయిపుడూ - మనకులేడుభాయీ
ఖాదర్ భాయికి - జేజేల్ తోనూ - కథముగిసిందండీ.

విమానదాడి రక్షణ

వ॥ ఇట్లా కుటుంబాలకు, కుటుంబాలు మాతృభూమికై మానప్రాణాల్ని అర్పిస్తున్నాయ్. జపాను ఫాసిజం బంగారంలాంటి మన మాతృభూమిపై శివాజీ, రాణాప్రతాప్, అక్బర్ లాంటి వీరసింహులగన్న యీ భారతదేశంపై బాంబులు వేసింది. రేపోమాపో తన కలియుగ, నరరూపరాక్షసుల్ని దించి, కొరియా, మంచూరియా, ఫార్మోజా, మంగోలియా, చైనా, బర్మా, మలయా, సింగపూర్ మొదలైన దేశములకు కూడు లేకుండాజేసి, భారతీయులమైన మనల్ని కబళిస్తుంది. కింకర్తవ్యం ? దాసోహమనుటా? ధైర్యముగ నిల్చుటా?

ముందుబాంబులు వేస్తే యెలా తప్పించుకోవాలి అనేది దగ్గర్లోవున్న విషయం. యీ జపానోడు బాంబులు వేసిన అన్నిచోట్లనూ యేమిజరిగిందంటె

జపానువాడీ - బాంబర్లువచ్చి - చుట్టూగమ్మేయా
అధ్వానివినియూ - బయటకొచ్చిరీ - యిళ్ళలోనిజనమూ
చిత్రముగానూ - గగనమువంకను - చూస్తూయున్నారూ

వ॥ అంతట,

జపానుదెయ్యాల్ - బాంబులు వేశాయ్ - జాలియింతలేకా
బాంబుపగిలీ, వాటిల్లోనీ,

---

* ఖాదర్ చనిపోయినా అతని కూలిరైతుల త్యాగం యింకా బ్రతికేయుంది.

ఉక్కుముక్కలూ, గాజుముక్కలూ,
విరజిమ్మబడ్డాయీ ॥తందానతానా॥
తూటాలన్నియు, ప్రేలిపోయీ,
మంటలువచ్చాయీ ॥తందానతానా॥

వందలగజాల్ - పోయాయండీ - వాటిలోసమంటలూ
యెక్కడిజనమూ - అక్కడివారే - బాంబులదెబ్బలకూ
మూడువంతులూ - తెలివిలేకనూ - మాడిపోయినారూ
*యిండ్లలోవున్నా - వారంతానూ - బ్రతికేయున్నారూ
చూట్టానికొచ్చిన - జనమంతానూ - చచ్చిపోయినారూ
యెప్పుడైననూ - పరాయివాడీ - విమానాలువస్తే
దాగోండిమీరూ - యిళ్ళల్లోనే - బయటకురాకండీ
బెంచీలైనను - గోతులైననూ - తోడనెజేరండి
బాంబులుపడతయ్ - హఠాత్తుగానూ - బజార్నపోతోంటే
అప్పుడుమీరూ - యేమిచేయవలె; - బోర్లాబొక్కలగా
నేలపైననూ - పండూకొనియూ - చెవులుమూసుకోండీ

వ॥ యెందుకంటే బాంబుదెబ్బకు భూమి ఘోరంగా కదుల్తుంది. ఆ అదటుకు మీగుండె ఆగకండావుంటుంది. పండుకొన్న వెంటనే,

నిమ్మకాయినో - జేబురుమాలునొ - నోటిలోపట్టండీ

వ॥ యేలననగా,

బాంబుబ్లాష్టుకూ - భూమియదటుకూ - తట్టరబిత్తరకూ
భయముజెందినా - ఆసమయంబున - బర్‌బర్‌ధ్వనులకునూ
నోటియొక్కయా - అంకిళ్ళేమియు - వొల్లకుపోకండా
గాలిబాగనూ - ఆగిపోకనూ - కమ్మగవస్తాదీ
వస్తున్నాయీ - పరాయివాడీ - విమానాలయంటూ
వూదుతాడుగా - బూరయొక్కటీ - వుద్యోగియొకడూ

వ॥ విన్నవెంటనే మీరు,

పిచ్చిగంతులూ - వెర్రిగంతులూ - బజార్లలోనా
వెయ్యకుండనూ - దగ్గరయున్నా - రక్షణచోటులలో

---

*ఇంట్లోవుంటే ప్రమాదంతక్కువ

చప్పునపోయీ - ధైర్యముతోనూ - చక్కగదాగోండీ
బండ్లూజట్కాల్ - వెంటనెమిరూ - బజారుయొక్కా
యెడమప్రక్కగా - విడిచియుమీరూ - యెద్లను, గుఱ్ఱములా
బండిచక్రముకు - బంధించండీ - భయములేదుమీకూ

వ॥ అలా కట్టివెయ్యకపోతే,

బాంబులుపడగా - బాంబులధ్వనికీ - బెదిరిపోయిగొడ్లూ
బాంబులదెబ్బకు - భయపడిపారిన - ప్రజలనుఅందర్నీ
గల్లంతుగానూ - త్రొక్కివేయునూ - గట్టిగకట్టండీ
రైల్లోపోతుంటె - బాంబులువేతురు - రంయిమంటువచ్చి
అప్పుడుమీరూ - కూర్చునట్టీ - బల్లక్రిందగానూ
పండుకొనండీ - బండిలోనియా - లైట్లుఆర్పివేసీ

వ॥ బండియాపితే,

దబ్బున మీరూ - దగ్గరయున్నా - దుబ్బులచాటుననో
కాకపోతేమరి - రక్షణయిచ్చే - కాల్వలలోపలనో
యేదిదొరికితే - క్షణంబులోపల - దానిచోటులోనా
పైనజెప్పినా - విధంబుగానూ - *పండుకోండి మీరూ
ఇసుకబస్తాలూ - వుంచుకొనండీ - యింటిపద్దమీరూ
బస్తాల్ పేర్చి - వాని మాటునను - చక్కగ కూచోండీ

వ॥ ఇసక బస్తాలు యేలనంటే, బాంబులు ప్రేలినప్పుడు,

యిసుకలొదూరీ - బయటకురావూ - యినుపముక్కలేమీ
రాలేవండీ - ఇసుకను దాటీ - మంటలన్నియునూ
దానిలోదూరే - ఆరిపోతయీ - గాలిలేమిచేతన్
గాజుముక్కలూ - ఇనుపమేకులూ - కత్తులుతూటాలూ
వుండిపోవునూ - ఇసకనుదూరగ - బస్తాలుంచుకోండీ

వ॥ యీబాంబుల్లో చాలా రకాలున్నాయ్. ప్రేలుడు, చిచ్చు, డైవ్, బైము, హాండ్, మట్టీ మశానం చాలా వున్నాయ్. వీనిలో మంటల

---

* నుంచోకుండా పండుకోవడ మెందుకంటే, బాంబు ప్రేలినప్పుడు వాటిలోని మందుసామానూ, మంటలూ పైవేపుకే పోతయ్గాని, క్రింది వైపుకు (భూమివైపుకు) పోవు. అందువల్ల పడుకొంటే అపాయం వుండదు.

బాంబులు మనఆస్తులకు అపాయం కల్గిస్తాయ్. వాటిని మనం సులభంగా వశ్యం చేసికోవచ్చు. వీనివల్ల,

మేడలు మిద్దెలూ, మనుషులతోనూ,
పూరిగుడిసెలూ, పెంకుటిండ్లునూ,
గడ్డివాములూ, గొడ్లకొట్టాల్లూ,
పంటలు, పేదల, భాగ్యమంతయూ,
చెట్టుపుట్టా, చేనులతోనూ
అవ్వియు యివ్వియు, అన్నియుగూడా,
సర్వనాశనం - అవుతయియుండీ - జాగర్తపుండాలి
మంటలబాంబులు - యెక్కడనైనను - కనపడితేమీకూ
మట్టినిగానీ - ఇసుకనుగానీ - మీదనుకప్పండీ
ధైర్యంతోనూ - భయముజెందకా - దబ్బునకప్పండీ
పైననుకప్పి - రక్షణభటులకు - తెలియనుజెయ్యండీ
అంతేగానీ - ♦నీళ్ళుపోస్తే - అపాయకరమండీ!

వ॥ కిటికీలకు అద్దాలువుంటే,

లాగివేయుడూ - అద్దంబులనూ - లోభముజెందకనూ
బాంబుల్ప్రేలగ - మందుగుండులూ - అద్దాలకే తగిలీ
మూలుగు మూలుగు - నక్కమీదనూ - తాటిపండులాగా

వ॥ మీరు రక్షకగృహాల్లో వున్నప్పుడుగానీ, యింట్లో వున్నపుడుగానీ,

అగ్నికి వాయువు - తోడైనట్లూ - †అట్టే గ్రుచ్చుకుంటయ్
పలుగూ, పారా - కత్తెరయొక్కటి - భద్రముజేయండీ
యెప్పుడువానిని - దగ్గరయుంచుకు - యుక్తిగమెలగండీ
బాంబులధాటికి - మనయిండ్లన్నీ - పడినయట్టివేళన్
మట్టిబెడ్డలూ - పెంకులురాళ్ళూ - మొదలగువన్నియునూ
మనమున్నస్థలమును - మూసివేయుగా - మార్గమేమి యింకన్

♦ ఆ బాంబులో రసాయనవస్తువులు కొన్ని వుంటాయ్. అవి నీళ్లను పోయగానే భగ్గునమండుతాయ్.

† అవితగిలి, ఛట్ ఫట్ మని అద్దాలు పగిలి శరీరంలో గ్రుచ్చుకొని అపాయం కలిగిస్తాయ్! ఒకోసారి ప్రాణంగూడా పోవచ్చు.

పారా పలుగూ - గునపంబులతో - బెడ్డలుతొలగించీ
భయములేకనూ - వెలివిగమనమూ - బయటకురావచ్చున్
వ॥ విషవాయువుల్తో బాంబులుయొక్కనవానికి గాలిబాగారానిచ్చి
సబ్బుతోడనూ - వేడినీళ్ళతో చల్లగకడగండీ
విషవాయువులూ - వదలినప్పుడూ - మనమందరమునూ
గొంగళిలాంటి - దుప్పటిమనము - కప్పకొనగపైనన్
అట్టేమనకూ - విషవాయువులా - అపాయంబురాదూ
గాయముపడగా - ప్రథమచికిత్సా - వెంటనెచేయుటకూ
విమానదాడి - రక్షణట్రయినింగ్ - వెంటనెయిమ్మనుచున్
అడుగుడిమీరూ - గవర్నమెంటును - అవసరంబుగనుకన్
ఈపనిగూడా - చెయ్యాలండీ - వినండిమీరంతా
బాంబులుపడియూ - జనమంతానూ - బావురుమంటూంటే
వూరిలోనియా - రౌడీలందర్కి - వుబలాటంబండీ
వ॥ వీళ్ళకు యిది మంచిసమయం, వీళ్లుయిళ్ళల్లో,
సమయముమంచిది - యిదేయనుకొనీ - చక్కగానుదూరి
చేతికిదొరికిన - వస్తువులన్నీ - చేదుకుపోతారూ
చేతికందినా - స్త్రీలనందరా - చెఱలబెట్టుతారూ
కాలనియిండ్లకు - నిప్పంటించీ - దోచుకుపోతారూ
వ॥ యిట్టి సంధిగ్ధావస్థలో వీరికి అడ్డంకుయెవరు ! కాబట్టీ,
పౌరరక్షణా - దళాల్లోమీరూ - పొందుగ జేరండీ
పౌరరక్షణా - దళాలుఅంటే పట్టము; పల్లెల్లో
ఛిద్రాలొచ్చిన - చీకులొచ్చినా - సాయముజేస్తారూ
బందిపోటులూ - రౌడీవాళ్ళూ - అనాధజనంబులా
కష్టవేళలా - యేమియునుగూడా - కొల్లగొట్టిపోకన్
గ్రామ, పట్టముల - జనములనందర - కాపాడెదరండీ
వ॥ కనక, వాటిల్లో,
సకలవర్ణముల - నంచియుమీరూ - చేరగరారండీ
వూరంతానూ - కట్టుదిట్టముగ - వసరగ జెయ్యండీ
లూటీలూ మరి కొట్లాటలూ - యింకాయిట్టివియున్
రాకుండగనూ - అన్నికులములూ - రంగుమీరచేరీ

అస్థిపాస్తులను - చక్కగమీరూ - అదుముకొనగరండీ
యిట్టిరక్షణల - యిచ్చేవారూ - ♦యువజనులేగనుకా
రక్షించేదీ - ముందుకువచ్చీ - యువకజాతిగనుకా
అట్టివారికి - మీరంతానూ - వూతనయివ్వండీ
గ్రామరక్షణా - సంఘముజేరగ - యువకులసందర్శీ
ప్రోత్సాహించీ - బీదలసాదల - భుక్తికిచూపించీ
భావిపౌరులూ - అయినవారినీ - పెద్దలుమీరంతా
బలపఱచీయూ - ఆస్తిపాస్తులను - భద్రముగుంచండీ
బందిపోటులూ - భీభత్సాలూ - జరిగినాయియంటే
ధాన్యముధనమూ - రౌడీవాండ్లూ - దోచుకొనియుపోతే
కూకునుగుడ్డను - లేకనుమనమూ - కార్యమేమిలేకఁ
రేపులుమాపులు - పస్తులుయుంటూ - డొక్కమాడిపోయీ
శంభోశంకర - అంటునుమనమూ - చచ్చేపొతామూ

వ॥ అందువల్ల,

పౌరరక్షణా - దళాలచేరీ - భద్రముగుండండీ

వ॥ మనమిట్లా యిల్లు చక్కబెట్టుకొంటూంటే, దేశాన్ని ఫాసిస్టుగుంటనక్కలకు అప్పగించడాన్కి, వీళ్ళమ్మకడుపుకాలా! దేశద్రోహులు తయారై చక్కాకూచున్నారు! "వీళ్లనే పంచమాంగదళం" అంటారు. వీరు యీ అమాయకజనంలో ప్రచారంచేస్తారు! అప్పుడు వీరేమనుకుంటారంటె;

"వాడైనయేమీ - వీడైనయేమీ - యెవ్వరైన వొకటే
యెవ్వరైననూ - ఒక్కటేనురా - యెంకయ్యాబావా
వచ్చేడంటే - జపానువాడూ - వుద్యోగమిస్తాడూ
కలకటేరులూ - గవన్నేరులూ - చేదాంమనమంతా
బోసుబాబుగారు - జపానులోనా - వున్నాడుబావయ్యో!
ఆయనగారూ - వస్తాడువినవోయ్ - స్వాతంత్ర్యంబూనూ
భుజాలమీదా - మూటగట్టికొని - బరువుగవేసికొని
మోయలేకనూ - మెల్లగవచ్చును - మనమంతాపోయీ
మూటనుదింపీ - యెగస్పెస్సులో - ముద్దుగవుంచేసీ

♦కార్యరంగంలో దూకేది యువకులే!

అతర్వాతా - అంతాగలసియు - అంపకాలుచేద్దాం!
యిప్పుడీయగా - యేముంటాయీ - యెముకలుబొమికెలూ!
చేతికిమురుగులు - కాళ్ళకుకడియం - పోకుగవుంటాయీ
చింకిచేటలూ - నత్తగుల్లలూ - చీపురుకట్టలునూ
దానికితోడూ - దరిద్రాంబవారు - తీరుగయుంటారూ

వ॥ కాబట్టి యిట్టి దొంగకుక్కల మాటనమ్మకండేం?,

మాటలుగాదూ - రావాలంటే - స్వాతంత్ర్యమనియేదీ
యిస్తినిని అమ్మా - వాయనంబునూ - పుచ్చుకొంటిననుచున్
యిచ్చిపుచ్చుకొను - రకంబుగాదూ - స్వతంత్రమంటేనూ
దేశమంతయూ - ప్రాణమివ్వగన్ - అప్పుడు వస్తాదీ

వ॥ మరి యీ జపానువాడు అందరికీ స్వాతంత్ర్యమిస్తానికి పుట్టినవాడయితే, వీడు ఆక్రమించుకొన్న,

చైనాలోనా - కూలీరైతుకు - స్వేచ్ఛయుండెనెందూ?
మంచూకోలో - మించిపోవగా - మాడగొట్టుటేలా?
అట్లాఅయితే - ♦కొరియాలోనా - అల్లరులెందులకూ?
ఫసిఫిక్కంతయు - బర్మా మలయాల్ - పగలదీయుటేలా?
మలయాలోనా - †ప్రజానాయకుల - మాడ్చివేయుటేలా?
రెండువందలూ - యొకరమ్మనకూ - పన్నువేయుటేలా?

వ॥ యిట్టిఘోరకృత్యాలు జపాను ఫాసిస్టోడు చేస్తోంటే, స్వతంత్రమిస్తాడని ప్రచారం చెయ్యటం కూలీరైతుల్ని మోసం చెయ్యటంకాదా! మాతృద్రోహము కాదా? సిగ్గు సిగ్గు!

ఐకమత్యమూ - లేకుండ మనమూ - అర్చుచువుంటేనూ
ఐకమత్యమూ - లేనిపక్షులను - కాకి తన్నినట్లూ
ఫాసిష్టుగద్దలు - వీళ్ళని తింటయ్ - భారతదేశంబూ
జపానువాడూ - యిస్తాడంటూ - చెప్పే గొడ్డుల్నీ
గండ్రగొడ్డలితో - నరికెయ్యండీ - కరకరమంటూనూ

♦ మొన్నయీమధ్యలోనే కొరియావారు తిరగబడి 1000 మంది జపాను ఫాసిస్టుల చంపేరు!

† 900 మందిని.

పూరుకొంటిమా - యేమోలెయంటూ వీళ్ళంతాకేపూ
దేశమునంతా - అమ్మేస్తారూ - ద్రోహులు వీళ్ళంతా
వ॥ వీళ్లింతా యేమి ప్రచారం చేస్తారంటే,
అదిగో అక్కడ, బాంబులుపడ్డయ్,
యిదిగో యిక్కడ, విమానమెగిరను,
రష్యాపోయెను, యింకేముంది?,
గాంధీగారిని కాల్చివేసిరట!
అమ్మో అయ్యో అవురుమంటూ,
కార్యంలేని కూలీరైతుల
అమాయకంపూ హృదయంబులలో,
పిరికి బీజములు బాగాచల్లి
దేశములోనా, తిరుగతామూ
చీలికదెచ్చి, జపానువాణ్ణి
ఆహ్వానింతురు; అందువల్లనూ
విషపుప్రచారము, నమ్మచేయుడూ ॥తందాన తానా॥
పంచమాంగదళ, మూలముగానూ,
ఐకమత్యమూ, లేమివల్లనూ,
ఆహుతియయ్యెనో - యెన్నిదేశములు - ఆలకించుడీరూ
స్పెయినుదేశమూ, ఫ్రాన్సురాజ్యమూ,
బెల్జియం, పోలండ్, నార్వేదేశాల్,
మొదలగాగలా యూరప్పంతయు
బర్మా, మలయా, సింగపూరులూ,
జావా, సుమిత్ర, బోర్నియోలునూ,
ఫిలిప్పైనులూ, పసిఫిక్కంతయు,
మంచూరియా, కొరియాదేశాల్,
సయామ్,చీనా, ఇండోచీనా,
యింకామిగిలిన, యితరదేశములు,
పంచమాంగదళ - మూలముగానే - పాడైనాయండీ!
యిండియగూడా - కేపోమాపో - యిదే ప్రమాదమండీ!
వ॥ అందువల్ల,

అంతా గలసీ - ఐకమత్యముతో - ఆనందమందండి
రెండువందలా - వత్సరాలు గా - బానిసలయ్యామూ
స్వాతంత్ర్యంపూ - పోరాటంబూ - సాగుతు వున్నట్టి

వ॥ యిట్టి సమయంలో,

దానికోసమూ - కాచుకువున్నా - జపాను రాంబందుళ్
తన్నూకోనీ - పోనిస్తామూ - తస్సాగొయ్యా చూడూ!

వ॥ ఇప్పుడు దేశంలో పెద్ద అరాచకం బయలుదేరింది. దీని మూలకంగా అటు జపానోడూ, యిటు కాకసస్ నుండి జర్మనీవాడూ వచ్చేట్టు వున్నారు.

జపానువాడూ - వచ్చుచువున్నా - యిట్టివేళలోనా
అరాచకంపూ - అల్లరులేవియు - స్వాతంత్ర్య మార్గాన
పోనేపోవూ - అంతియకాకా - ఫాసిష్టు దొంగలుగా
అరాచకంబూ - దొరబడడానికి - అదనుగ యుంటాదీ
కాబట్టి మీరూ - అట్టికార్యముల - కూలద్రోయుడనుచుళ్
జాతీయైక్యత - ద్వారామనమూ - స్వాతంత్ర్యంబూనూ
పొందుతాముగా - భయంబులేలను - భారతీయులంటూ
ప్రజలను యిప్పుడు - రెచ్చగొట్టిరయే - ప్రభుత్వవర్గంబూ
రక్తపాతమూ - చేయుచుండెనని - రంజిల్లంగానూ
రెచ్చకుడంటూ - బలిగాకుండని - కమ్యూనిష్టులంతా
ప్రజలకందరకు - నచ్చజెప్పుచూ - బాగుగుండగానూ
దేశరక్షణా - కార్యంబులకూ - అడ్డతగలకంటూ
విప్లవవీరులు - చెప్పుచునుండగ - యోచనింత లేకా
కమ్యూనిష్టుల - ఖైదునయుంచిరి - కార్యమేమియింకన్!
ప్రజానాయకుల; - కమ్యూనిష్టుల - బయటకు తేవలెనూ
దేశరక్షణా, కార్యంబులకూ - అడ్డుతగులరాదూ
జాతిహక్కులా - గురించి మనమూ - జాతులనన్నిటినీ
కూడగట్టికొని - ఫాసిష్టుద్రోహుల - క్రూరులు అందర్నీ
మట్టుబెట్టియా - సాతంత్ర్యంబును - ముద్దుగ పొందుదమూ

వ॥ యీజాతీ యైక్యత యెలాసాధించాలి? దీనికి పాకీస్తాను అడ్డుతగుల్తోంది. అసలు ఈ సమస్యను లేవనెత్తిందిజిన్నా. ఈయన యేమంటాడయ్యా

అంటే,

మహామ్మదీయులు - తొమ్మిదికోట్లూ - మేముండామయ్యా
స్వాతంత్ర్యంబూ - మాకందరికీ - కావాలంటాడూ !

వ॥ యెట్టిది !
మేళతాళములు - వాయించవద్దూ - మసీదుదగ్గరలో
నమాజు మేమూ - చేస్తామయ్యా - నిశ్శబ్దముండాలీ
పందీ యంటే - అసహ్యమండీ - దానిని తిట్టామూ
గుడిసెల్ గిడిశెల్ - మసీదుల్లో - కట్టుకుంటామూ
మతమును గూర్చి - యిటువంటివేవో - పద్దాన్గనూత్రాలు
కోరికలిట్టివి - పేదవారికీ - కూడుబెట్టునేమో
అంతియెగానీ - బీదసాయిబుల - గోడేలేదయ్యా
యేంజెప్పినను - మతమును గూర్చియే - స్వేచ్ఛమాటలేదూ
దేశమునంతయు - శానిసత్వమున - తిరుగయుంచేసీ
బ్రిటిషువారే - పుత్రచేతితో - భాగాలంటాడూ
స్వాతంత్ర్య యుద్ధం - మాకేమంటే - చెవినిబెట్టడయ్యా

వ॥ దీనికి కమ్యూనిష్టులు యేమని సరియైనరూపం యిస్తారంటే,
ప్రత్యేకజాతీ - ప్రత్యేకభాషా - ప్రత్యేకాచారమూ
ప్రత్యేక భూభాగంలో - వుండేవారూ - పోవచ్చు విడిగానూ
అట్టిహక్కునూ - యిప్పుడు మనమూ - ఆమోదించగనూ
వస్తున్నాడూ - జపానువాడూ - వాణ్ణిగెంటడాన్కి
ముస్లిమందరు - భాయీయంటూ - మునిమునినవ్వుల్తో
జాతీయ ప్రభుత్వ - స్థాపనకును - శీఘ్రంబుగానూ
వసారండీ - దేశభక్తులూ - వొప్పుకోండిబాబూ
అది వుంటేనూ - జపానువాణ్ణీ - ఏకదమ్ములోనా
వచ్చినవాణ్ణీ - వచ్చినత్రోవనె - వెళ్లగొట్టవచ్చున్
అందువల్లనూ - వారిహక్కునూ - ఆమోదించుడనుచున్
కమ్యూనిష్టులు - పోరుచుండిరీ - కార్యశూరులగుచున్

వ॥ ఈవిధంగా 'జాతిహక్కుల' గుర్తించుటచేతనే 'రష్యావిప్లవం' గెల్చిందీ, స్వతంత్రంరాగానే అన్నిజాతులూ 'సోవియట్ యూనియన్' జేరేయి! లెనిన్, స్టాలిన్ మహాశయులు యీ సూత్రాన్ని ఆచరణలోపెట్టి జయించారు. ఆ అనుభవాన్ని మనంనేర్చుకోవాలి. ఆ! అట్లాగాదు భారతదేశం ఒక్కజాతియని కొందరంటున్నారు. అట్లయితే ఐరోపాలోవున్న, (దాన్ని వుదాహరణగా తీసుకొందాం)

ఫ్రాన్సువారు, పోర్చుగీసులూ,
జర్మనీయులూ, జకో, స్లావాకులూ,
హంగేరియన్లూ, ఇటలీవారూ,
రుమేనియన్లూ, స్పానిష్‌వారూ,
గ్రీకువారుమరి, బ్రిటిష్‌వారునూ,
నార్వేజియన్లూ, నానాజాతులు,
ఆదిగాగలా, యూరప్పంతయు,
ఒక్కజాతియని, చెప్పంగలరా!

అట్లాఅయితే - మానవులంతా - ఒక్కజాతిగాదా?
ప్రపంచమందున - అన్నిచోట్లను - భేదముండేనేమి!

వ॥ అందాకాయెందుకు! మనదేశంలో,

ఉత్తరమున్నా - నాగరికతయూ - దక్షిణంబునేదీ!
ఆర్థికస్థితులను - వారికీవీరికి - అంతభేదమేమీ ?
కళ్ళకువిషయం - చక్కగమనకూ - కనబడుచుంటేనూ
బ్రిటిషువారూ - చీలదీసియూ - పాలనచేస్తుంటే!
జాతీయైక్యత - మీలోలేదని - చాలచెప్పుచుంటే
జాతీయైక్యత - లేకుండగనూ - స్వాతంత్ర్యంబునూ
మనలో మనమూ - కొట్టుకుచచ్చుచు - మాకుయివ్వమనగన్
యేవిధంబుగా - యిత్తురువారూ - యింపీరియలిస్టూలూ
స్వారాజ్యంబూ - వచ్చినతర్వాత - స్వయం నిర్ణయహక్కును
యిత్తుమంటునూ - హామీయివ్వడు - యిప్పుడుతోడుగనూ
* కదనరంగముకు - ముస్లీములంతా కదలివత్తురంచున్

---

* ప్రజాయుద్ధంలో పాల్గొని స్వతంత్రం సంపాయించడానికి...

ముస్లిములీగూ - వర్కింగ్ కమిటీ - ముద్దుగానుతామూ
స్వాసంధి బేరముకు - సిద్ధమయ్యిరే - స్వాతంత్ర్యప్రియులంతా
అట్టివాక్కులను - గుర్తించదురా - అదియుగాకతామూ
భారతదేశం - పట్టియిత్తురా - ఫాసిష్టునక్కలకూ!

వ॥ పైన జెప్పబడిన సామ్యవాదుల మార్గంలో పోకపోతిమంటే,
వూరుకొంటిమా - మనమంతానూ - వెయ్యియేండ్లవరకూ
ఆవురుమంటూ - ఆకలితోనూ - అట్టేయుండాలీ
వెంటనె యిపుడూ - విద్రోహులనూ - విరగదీసిమీరూ
* జపానుమృగమును - కాల్చియుమీరూ - స్వేచ్ఛనుపొందండీ
మాతులమీదా - మీసాలుంటే - ముందుకురారండీ
ముసలమ్మానూ - బాగగొట్టుదురె - మూలనుయుంటేనూ
యింట్లోవున్నా - పౌరుషంబునూ - యిక్కడజూపండీ
కూడూగుడ్డా - పేదవారికీ - కావాలంటేనూ
పన్నులబాధా - ఋణాలబాధా - పోవాలంటేనూ
భారతస్త్రీలా - గౌరవంబునూ - బాగుగనిలబెట్టన్
కూలీరాజ్యం - కర్షకరాజ్యం - కావాలంటేనూ
సర్వసమత్వము - దేశములోనా - స్థాపించాలంటే
మానప్రాణములు - దేశముకివ్వగ - ముందుకురారండీ
మీరావిధముగ - ముందుకువచ్చి - మానంబుగనిలువన్
జపానువాడూ - యింగ్లీషువారూ - జాంతానైయ్యండీ
జపానువాడూ - కోన్‌కిస్కాహై - స్థైర్యముగుండండీ
వాడూపోవును - వీడూపోవును - మనదేదేశంబూ
ప్రజాయుద్ధమిది - పాల్గొనపేదలు - పరుగులుపెట్టండీ
కార్మికవీరా - కరుణాలోలా - కర్షకజనపాలా!
జయముజయము - మనప్రజాశక్తులకె - జయము దిగ్విజయమూ॥
[వస్త్రాముమళ్ళీ దయయుంచాలీ, పెద్దలు మీరంతా]

—♦ స్వతంత్ర భారత్‌కీ జయ్ ♦—

* అదేగాదు మానవ శత్రువులన్నిటినీ.

జాతీయైక్యతకు,
జాతీయ ప్రభుత్వానికి,
స్వతంత్ర ప్రపంచంలో
స్వతంత్ర భారత దేశానికి,
పాటుబడే పత్రిక

:: ప్రజాశక్తి ::

మనసు ఫౌండేషన్

పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA108B129
పుస్తకం పేరు	జైనరత్న ఖండములు
తారీఖు	25-10-24
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	57
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	NO
లేని పేజీలు	1+0 4
తయారు చేసినది	SOWMYA
పేజీలు విడదీసినది	SOWMYA
స్కాన్ చేసినది	thasin
పరీక్ష చేసినది	RAMYA
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
స్కాన్ చెయ్యనివి	
తప్పులు	NO
పరిస్థితి	good